

మంగళవారం 22, జూలై 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## భారతీయ చెస్‌కు హంపి గర్వకారణం

చరిత్ర సృష్టించిన క్రీడాకారిణికి సీఎం ప్రశంస

3

## అచ్యుతానందన్ మృతిపట్ల సీఎం చంద్రబాబు సంతాపం

3

### ఉపరాష్ట్రపతి పదవికి

## జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా



న్యూఢిల్లీ: పార్లమెంటు వర్షాకాల సమావేశాల వేళ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. వైద్యపరమైన కారణాలను చూపుతూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఆయన తన రాజీనామా లేఖను పంపారు. రాజీనామా తక్షణమే అమల్లోకి వచ్చేలా చూడాలని కోరారు. ఆరోగ్యానికి తాను ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. తన పదవీ కాలంలో అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్రపతికి, ప్రధాని మోదీకి, కేంద్ర మంత్రివర్గానికి జగదీప్ ధన్‌ఖడ్ ధన్యవాదాలు తెలిపారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందన్నారు. పార్లమెంట్ సభ్యులు అందించిన మద్దతును ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటానన్నారు. రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఆయన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. 2022 ఆగస్టులో ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.


# జీరో ఫేర్ టిక్కెట్!




పంద్రాగస్టు నుంచి మహిళలకు అమలు చేయనున్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంలో మహిళలకు 'జీరో ఫేరో టిక్కెట్' ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఎక్కడనుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు... ఉచిత ప్రయాణంతో ఎంతమేర వారికి డబ్బులు ఆదా అయ్యాయి... 100 శాతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వంటి వివరాలు టిక్కెట్‌లో పొందుపరచాలని చెప్పారు. జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడం ద్వారా ఎంత లబ్దిపొందారనే విషయం రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులు అందరికీ సులభంగా తెలుస్తుందని సీఎం అన్నారు.

- ఆర్టీసీ ఉచిత బస్సు పథకంలో అమలకు సన్నాహాలు
- మహిళలకు ప్రభుత్వ రాయితీ వివరాలతో టిక్కెట్ల జారీ
- రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు
- సొంతంగా విద్యుదుత్పత్తి -చార్జింగ్ స్టేషన్లతోనే స్వయంసమృద్ధి
- ఆగస్ట్ 15నుంచి పథకం అమలుకు సీఎం చంద్రబాబు ఆదేశం

2



### గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి

2

## దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టమ్

- గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపీ: సీఎం చంద్రబాబు

- గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్ విడుదల

## ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్‌కు ఏపీ బెస్ట్

- పరికరాలు ఉత్పత్తికి పెట్టుబడులతో రండి
- రాయలసీమలో ఇప్పటికే మౌలిక సదుపాయాలు
- 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా కొత్త పాలసీ
- ఈసీఎం పాలసీ 4.0పై సీఎం చంద్రబాబు సమీక్ష

2





## మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి

- మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి రెండోవిడత భూ సమీకరణపై నిర్ణయం
- ప్రస్తుతం జరుగుతున్న ప్రభుత్వ భవనాల పనులు వచ్చే మార్చికి పూర్తి
- రైతులతో పాటు కాంట్రాక్టర్లను కూడా ఇబ్బంది పెట్టిన గత ప్రభుత్వం
- అమరావతి నిర్మాణ పనుల పరిశీలన తర్వాత మీడియాతో మంత్రి నారాయణ

3

## వేలకోట్లు దోచేసి అడ్డంగా దొరికారు

- అరెస్ట్ చేస్తే కక్షసాధింపులంటారా

- మంత్రి అనగాని సత్యప్రసాద్

3

## ఆధారాలుంటే ఎవరినైనా అరెస్ట్ చేస్తారు

- హెూంమంత్రి అనిత స్పష్టీకరణ

3

## రాయలసీమకు జగన్ చేసిందేమీ లేదు

- బనకచర్లతో సీమను సస్యశ్యామలం చేయటమే సీఎం చంద్రబాబు ధ్యేయం

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

4

# ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్‌కు ఏపీ బెస్ట్

- పరికరాలు ఉత్పత్తికి పెట్టుబడులతో రండి
- రాయలసీమలో ఇప్పటికే మౌలిక సదుపాయాలు
- 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా కొత్త పాలసీ
- ఈసీఎం పాలసీ 4.0పై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి (చైతన్య రథం): రాయలసీమలో శ్రీసిటీ, హిందుపూర్, కొప్పర్తిలాంటిచోట్ల ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తికి అనువుగా ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని సీఎం అధికారులకు సూచించారు. సోమవారం సచివాలయంలో కొత్తగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 4.0' పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. 2025-30ల మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా నూతన విధానంపై ముఖ్యమంత్రి చర్చించారు. ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించటం, దేశీయంగా ఉత్పత్తి పెంపు, ఎగుమతుల లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేసినట్టు అధికారులు సీఎంకు వివరించారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని.. ఈ రంగంలో భారీగా డిమాండ్ ఉందని అధికారులు నివేదించారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో సెల్ఫ్ రిలయన్స్, మేడ్ ఇన్ ఇండియా లక్ష్యాలు నెరవేరాలని సూచించారు. అయితే అంతర్జాతీయస్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాల్సి ఉందన్నారు. అదే సమయంలో ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించటం అనేది కీలకమైన అంశమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 100 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులను ఎలక్ట్రానిక్స్ రంగంలో ఆకర్షించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ప్రస్తుతం ఈ రంగంలో బెంగుళూరు, చెన్నైలాంటి నగరాల్లో భూమి లభ్యత కష్టంగా ఉందని.. ఏపీకి ఇది సానుకూల అంశమని... రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ పరిశ్రమల్ని స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలున్నాయన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ లాంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని స్పష్టం చేశారు. వీటితోపాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు.

### మూడు రీజియన్లు ఐటీ కంపెనీలకు అనుకూలం

విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించటం ద్వారా ఒకేసారి ఎక్కువమందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖలో ఐటీ ఐటీఈఎస్ సంస్థలతోపాటు లేపాక్షినుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చన్నారు. ఈ ప్రాంతాల్లో కోవర్కింగ్ స్పేస్‌లను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. విశాఖ, విజయవాడలతోపాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే విద్యారంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతోపాటు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో అవకాశాలు లభ్యమయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జి ఎకానమీలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ..జీరో ఫేర్ టిక్కెట్!



- ఆర్టీసీ ఉచిత బస్సు పథకంలో అమలకు సన్నాహాలు
- మహిళలకు ప్రభుత్వ రాయితీ వివరాలతో టిక్కెట్ల జారీ
- రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు
- సొంతంగా విద్యుదుత్పత్తి - చార్జింగ్ స్టేషన్లతోనే స్వయంసమృద్ధి
- ఆగస్ట్ 15నుంచి పథకం అమలుకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): పంద్రాగస్టు నుంచి మహిళలకు అమలు చేయనున్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంలో మహిళలకు'జీరో ఫేరో టిక్కెట్' ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఎక్కడనుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు... ఉచిత ప్రయాణంతో ఎంతమేర వారికి డబ్బులు ఆదా అయ్యాయి...100 శాతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వంటి వివరాలు టిక్కెట్‌లో పొందుపరచాలని చెప్పారు. జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడం ద్వారా ఎంత లబ్దిపొందారనే విషయం రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులు అందరికీ సులభంగా తెలుస్తుందని ముఖ్యమత్రి అన్నారు. ఇందుకు సంబంధించి సాఫ్ట్‌వేర్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సోమవారం సచివాలయంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఏయే రాష్ట్రాలకు ఆర్థికంగా ఎంత భారం పడింది... మన రాష్ట్రంలో ఎంత వ్యయం కానుందనే అంశాలపై అధికారులతో చర్చించారు. ఎట్టిపరిస్థితుల్లో పథకాన్ని ఆగస్ట్ 15నుంచి సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.


### ఆర్టీసీని లాభాల బాట పట్టించండి

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం త్వరలో అమలు చేస్తున్నందున ఆర్టీసీకి భారంకాకుండా... ఇతర ఆదాయ మార్గాలు పెంపొందించుకోవడం, నిర్వహణా వ్యయం తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభాలబాట పట్టించాలని ముఖ్యమంత్రి సూచించారు. లాభాల ఆర్జనకు ఎలాంటి మార్గాలున్నాయి.. ఎటువంటి విధానాలు తీసుకురావాలి అనే దానిపై ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్నవాటిని ఎలక్ట్రికల్ బస్సులుగా మారిస్తే నిర్వహణా వ్యయం తగ్గుతుందని... అలాగే ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపైనా అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు.

# గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టమ్

- గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపీ: సీఎం చంద్రబాబు
- గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్ విడుదల

అమరావతి (చైతన్య రథం): గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్‌బాబు సమక్షంలో కార్యక్రమం జరిగింది. 2030నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్లో గ్రీన్‌హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, ఇండస్ట్రీ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. 2027 నాటికి 2 గిగావాట్లు, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ, 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించారు. కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ.460 నుంచి రూ.160కి తగ్గించేలా పరిశోధనలు, కార్యాచరణ చేపట్టాలని పేర్కొంటూనే.. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యూవబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలని పొందుపర్చారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా దీన్ని తీర్చిదిద్దాలని డిక్లరేషన్‌లో నిర్ణయించారు. ఆవిష్కరణలు, పరిశోధనల కోసం రూ.500 కోట్లు వ్యయం చేయాలని నిర్ణయం, గ్రీన్ హైడ్రోజన్ దిశగా కృషి చేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించాలని డిక్లరేషన్‌లో ప్రకటించారు.



# మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి

- మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి రెండోవిడత భూ సమీకరణపై నిర్ణయం
- ప్రస్తుతం జరుగుతున్న ప్రభుత్వ భవనాల పనులు వచ్చే మార్చికి పూర్తి
- రైతులతో పాటు కాంట్రాక్టర్లను కూడా ఇబ్బంది పెట్టిన గత ప్రభుత్వం
- అమరావతి నిర్మాణ పనుల పరిశీలన తర్వాత మీడియాతో మంత్రి నారాయణ



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిలో రెండో దశ భూ సమీకరణ పై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుని, వచ్చే మంత్రివర్గ సమావేశం ముందు పెడతామని పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ తెలిపారు. గత ప్రభుత్వం అమరావతి రైతులతోపాటు కాంట్రాక్టర్లను కూడా అనేక ఇబ్బందులకు గురిచేసింద న్నారు. అమరావతి నిర్మాణం మూడేళ్లలో కచ్చితంగా పూర్తిచేసి తీరతామని మంత్రి మరోసారి స్పష్టం చేసారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామన్నారు. రాజధానిలో జరుగుతున్న నిర్మాణ పనులను సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి మంత్రి నారాయణ సోమవారం పరిశీలించారు. మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల బంగ్లాలతోపాటు ఆలిండియా సర్వీస్ అధికారుల క్వార్టర్ల నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలిం చారు. ఆయా నిర్మాణాలకు సంబంధించి నిర్మాణ సంస్థల ప్రతినిధులను వివరాలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం కార్మికులు ఎంతమంది పనిచేస్తున్నారు... నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్న సామాగ్రి, మెషినరీ గురించి అడిగి తెలు సుకున్నారు. ఆ తర్వాత నేలపాడు లోని ఆలిండియా సర్వీస్ అధికారుల క్వార్టర్ల వద్ద మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

అమరావతిలో భవనాలు, ట్రంక్ రోడ్లు, సీవరేజీ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఎల్పీఎస్ లే అవుట్ల్లో పనులకు కూడా టెండర్లు పూర్తయ్యాయి. 2014-19 మధ్యలోనే అధికారుల కోసం 4000 ఇళ్ల నిర్మాణానికి టెండర్లు కూడా పూర్తి చేసి నిర్మాణాలు ప్రారంభించాం. అయితే గత ప్రభుత్వం అన్ని పనులను నిలిపివేసింది. తిరిగి పాత టెండర్లు రద్దు చేసి, న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్తలు తీసుకుని కొత్తగా టెండర్లు పిలిచేందుకు ఆలస్యమైంది. ప్రస్తుతం రాజధానిలో అన్ని పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. కొన్నిచోట్ల మాత్రం వర్షాల కారణంగా కొంచెం ఇబ్బందులున్నాయన్నారు.

వీటిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు 12 టవర్లలో 288 ఫ్లాట్లు, ఆలిండియా సర్వీస్ అధికారులకు 6 టవర్లలో మొత్తం 144 ఫ్లాట్లు నిర్మిస్తున్నామన్నారు. అలాగే ప్రిన్సిపల్ సెక్రటరీల కోసం 25 బంగళాలు, సెక్రటరీల కోసం 90 బంగళాలు, మంత్రుల కోసం 35 బంగళాలు, జడ్జిల కోసం 36 బంగళాలు, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1968 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం. ఇక గెజిటెడ్ ఆఫీసర్స్‌లో టైప్ -1 అధికారులకు 4 టవర్లలో 384 ఫ్లాట్లు, టైప్ - 2 అధికారులకు 4 టవర్లలో 336 ఫ్లాట్లు, గ్రూప్- డి ఉద్యోగులకు మొత్తం 6 టవర్లలో 720 ఫ్లాట్లు నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇక అమరావతిలోని హ్యాపీనెస్ట్‌లో మొత్తం 6 టవర్లలో 1200 ఫ్లాట్లు నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ మొత్తం భవనాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఏఐఎస్ అధికారుల క్వార్టర్లు ఈ ఏడాది డిసెంబర్ లోగా పూర్తిచేస్తామని, ఇతర నిర్మాణాలను వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

మరోవైపు ఐకానిక్ భవనాల నిర్మాణాలపై కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు, డిజన్లు రూపొందించిన నార్మన్ ఫోస్టర్స్ సంస్థ ప్రతినిధుల మధ్య తుది చర్చలు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే ఐకానిక్ భవనాల నిర్మాణం కూడా ప్రారంభిస్తామన్నారు.

### డిసెంబర్ నాటికి..

అమరావతిలో ఇప్పటివరకూ మొత్తం 72 సంస్థలకు భూకేటాయింపులు చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఆయా సంస్థల ప్రతినిధులతో స్వయంగా సీఎం చంద్రబాబు సమావేశం ఏర్పాటుచేసి అగ్రిమెంట్‌లు చేసుకున్నట్లు తెలిపారు. ఆయా సంస్థల్లో ఎక్కువ భాగం ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి నిర్మాణ పనులు ప్రారంభిస్తాయన్నారు. ఆయా సంస్థలు నిర్దేశిత కాలానుగుణంగా నిర్మాణాలు పూర్తిచేస్తాయన్నారు..

### కేబినెట్ సబ్ కమిటీలో చర్చిస్తాం

అమరావతిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్‌పై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో చర్చించాలా అని గత మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రస్తావించారని, అందుకే కేబినెట్ సబ్ కమిటీలో చర్చిస్తామన్నారు. కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయాన్ని వచ్చే కేబినెట్ సమావేశంలో పెట్టి భూసమీకరణపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

## భారతీయ చెస్‌కు హంపి గర్వకారణం

చరిత్ర సృష్టించిన క్రీడాకారిణికి సీఎం ప్రశంస



అమరావతి (చైతన్య రథం): ప్రపంచ వేదికపై ప్రకాశవంతమైన ప్రతిభతో ప్రకాశిస్తున్న తెలుగు కూతురుకి ఉత్సా హంగా నినాదాలు చేద్దామని ముఖ్య మంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉమెన్ వరల్డ్ కప్ సెమీ ఫైనల్‌కు చేరి న తొలి భారతీయ మహిళగా కోనేరు హంపి చరిత్ర సృష్టించడం తెలిసిందే. భారత చెస్ క్రీడలో తనదైన ముద్ర వేసుకున్న కోనేరు హంపి అప్రతిహత విజయం పట్ల ముఖ్యమంత్రి చంద్ర బాబు సంతోషం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'ప్రపంచ కప్ సెమీ ఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయ మహిళగా గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపికి అభినందనలు. మీ విజయం మమ్మల్ని గర్వంతో పొంగిపోయేలా చేస్తోంది. అంతేకాదు, నీ విజయం దేశవ్యాప్తంగా లెక్కలేనంత మందికి స్ఫూర్తినిస్తోంది. మీకు ఇష్టమైన చెస్ క్రీడ బోర్డుపై మరిన్ని శక్తివంతమైన ఎత్తుగడలు వేయాలని కోరుకుంటున్నానమ్మా' అని సీఎం చంద్రబాబు ఆశీర్వాదాలు తెలిపారు.

### అచ్యుతానందన్ మృతిపట్ల

## సీఎం చంద్రబాబు సంతాపం



అమరావతి (చైతన్య రథం): కేరళ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్ట్ నాయకుడు వీఎస్ అచ్యుతానందన్ మృతిపట్ల సీఎం చంద్రబాబు నాయుడు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఎనిమిది దశాబ్దాలుగా సాగిన ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం, ఆయన ఆదర్శాలు మరియు ప్రజా సేవపట్ల దృఢమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఎక్స్ వేదికపై పెట్టిన పోస్టులో పేర్కొ న్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా నిరా డంబర జీవితాన్ని గడిపిన ఆయన ఆద ర్శవాదిగా పేర్కొంటూ.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఆధారాలుంటే ఎవరినైనా అరెస్ట్ చేస్తారు

- హోంమంత్రి అనిత స్పష్టీకరణ



మడకశిర (చైతన్యరథం): వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం కేసులో నిందితులను పక్కా ఆధారాలతో అరెస్ట్ చేస్తుంటే కక్ష సాధింపులంటూ వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ధ్వజ మెత్తారు. మద్యం తయారీ కంపెనీల నుంచి కమీషన్లు తీసుకుని ఆధారాలతో సహా అడ్డంగా దొరికిపోయిన వారు నేడు అక్రమ అరెస్టులంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొనేందు కు శ్రీసత్యసాయి జిల్లా మడకశిర వచ్చిన ఆమె సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆధారాలు ఉంటేనే ఎవరి నైనా అరెస్టు చేస్తారని స్పష్టం చేశారు. మద్యం స్కాంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ప్రమేయం గురించి అన్ని ఆధారాలు సేకరించిన తరువాతే ఆయనను అరెస్ట్ చేశారన్నారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని చెప్పారు. కోర్టు రిమాండ్ విధించిందంటే మనం గౌరవించాలని పేర్కొన్నారు. సరైన ఆధారాలు లేకుంటే న్యాయస్థానాలు రిమాండ్‌కు ఆదేశించవు కదాఅన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం మూడు సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్లు పనిచేస్తున్నా యని చెప్పారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ ఏర్పాటుకు సీఎం చంద్ర బాబు ఆదేశాలిచ్చారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమె రాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పా రు.ప్రతినియోజకవర్గం, గ్రామంలో వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతి పోలీసుస్టేషన్‌కు రెండు డ్రోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుం టామని హోంమంత్రి అనిత తెలిపారు.

## వేలకోట్లు దోచేసి అడ్డంగా దొరికారు

- అరెస్ట్ చేస్తే కక్షసాధింపులంటారా
- మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి(చైతన్యరథం):కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీసి, వేల కోట్ల రూపా యల కుంభకోణానికి పాల్పడినవారిని అధికారులు అరెస్ట్ చేస్తే కక్షసాధింపు చర్యలంటారా అని రాష్ట్ర రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తు కొన సాగుతున్న నేపథ్యంలో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టుపై మంత్రి అనగాని స్పందించారు. మద్యం తయారీకంపెనీల వద్ద కమీషన్లు కొట్టేసినవారిని, డిజిటల్ చెల్లింపులులేకుండా వేలకోట్ల రూపాయ లను దోచుకున్నవారిని సిట్ అధికారులు విచారిస్తున్నారని, నిందితులను ఒక్కొక్క రినీ అరెస్టు చేస్తున్నారని తెలిపారు. ఈ దోపిడీకి బాధ్యత వహించాల్సిన వారే ఇప్పుడు విచారణను ప్రశ్నించటం సరికా దన్నారు. ఈసందర్భంగా వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై కూడా మంత్రి ఆగ్ర హం వ్యక్తంచేశారు. అధికారంలో ఉన్న ప్పుడు అరాచకపాలనసాగించిన ఆయన, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు.లిక్కర్‌స్కాం కేసులో రూ.32కోట్ల ఆస్తుల జప్తునకు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చిందని,ఆగస్టు 1 లోపు నోటీసులు జారీచేయాలని కోర్టు ఆదేశిం చిందని వెల్లడించారు. దర్యాప్తు మరింత ముమ్మరంగా కొనసాగుతుందన్నారు.

# మద్యం దోపిడీ సొమ్ము జప్తుచేయాలి

- బాధితులు సంక్షేమానికి ఖర్చు చేయాలి
- విషపూరిత మద్యంతో 30వేల మాంగల్యాలు తెంచారు
- 35 లక్షలమంది పేదల ఆరోగ్యాలను ధ్వంసం చేశారు

జగన్ ఐదేళ్ల పాలనలో కమీషన్ల కోసం విషపూరిత మద్యం పోశారు. జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరుతోపాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్‌లు నిర్ధారించాయి. జగన్ ప్రభుత్వం సరఫరా చేసిన మద్యంవల్ల ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే 35-45 ఏళ్ల మధ్య వయసుగల యువకులు 7వేలమంది మరణించినట్లు డిఆర్‌డీఏ మరియు సెర్ప్ నివేదికలు స్పష్టం చేస్తున్నవి. ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రులన్నింటిలోని లిక్కర్ అడిక్షన్ వార్డులలోని రోగుల లెక్కలు లెక్కవేస్తే రాష్ట్రంలో 30వేలమంది పేదలు అకాల మృత్యువాతపడ్డారు. వారి భార్యల మాంగల్యాలు మంటగలిశాయి. అలాగే విషపూరిత మద్యంవల్ల రాష్ట్రవ్యాప్తంగా 35లక్షల మంది ఆరోగ్యాల ధ్వంసమయ్యాయి. కిడ్నీలు, లివర్ పాడయ్యాయి. మానసిక రోగులు పెరిగారు. ఈ విషపూరిత మద్యం మత్తులో మతితప్పిన వారివల్ల మహిళలపై అత్యాచారాలు పెరిగాయి.

అంతేకాదు, రూ. 60వున్న క్వార్టర్ మద్యం ధరల్ని రూ. 160లకు పెంచారు. మద్యం కొనలేని పేదలు నాటుసారా త్రాగి ఒక్క జంగారెడ్డిగూడెంలోనే 27మంది పేదల ప్రాణాలు పోయాయి. శానిటైజర్ తాగి చనిపోయారు. కరోనాలోనూ మద్యం షాపులు నడపడం వల్ల కరోనాలో రాష్ట్రంలో లక్ష మరణాలు సంభవించాయి. జగన్ ముఠా దోపిడీవల్ల రాష్ట్రంలో ఆరోగ్య విపత్తు సంభవించి ప్రజలు గుల్లయ్యారు. మద్యంలో రూ. 3500కోట్ల దోపిడీ జరిగింది. ఈ దోపిడీ సొమ్ము జప్తు చేసి పేదల సంక్షేమానికి ఖర్చు చేయాలి. ప్రజల ప్రాణాలు తీసిన వారిని, వారి బిగ్‌బాస్‌ను సైతం కోర్టు బోనులో నిలబెట్టాలి.

- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# రాయలసీమకు జగన్ చేసిందేమీ లేదు



- బనకచర్లతో సీమను సస్యశ్యామలం చేయటమే సీఎం చంద్రబాబు ధ్యేయం
- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం
- అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమిపాలన
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం దుద్యాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి స్వామి

నంద్యాల (చైతన్యరథం): బనకచర్ల ప్రాజెక్టుతో రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం దుద్యాలలో నిర్వహించిన "సుపరి పాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యతో కలిసి ఆయన గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమకు ఏ మాత్రం న్యాయం చేయలేదని విమర్శించారు. అభివృద్ధి పేరుతో చూపించినది ఎడారి పరిస్థితి మాత్రమేనని, కూటమి ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును పూర్తిచేసి రాయలసీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. పులివెందులకు సైతం నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ క్రమబద్ధంగా అమలు చేస్తోందని చెప్పారు. పింఛన్లు పెంచాం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటు లోకి వస్తుందని మంత్రి ప్రకటించారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే కూటమి పాలనా ధ్యేయమని మంత్రి డా.స్వామి స్పష్టం చేశారు.

# నాలుగురోజులు భారీ వర్షాలు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో రాబోయే నాలుగు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదన్నారు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతోపాటు ద్రోణి ప్రభావం కొనసాగుతోందని, దీని వల్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. రానున్న నాలుగు రోజులకు వాతావరణ సూచనలు తెలిపారు.

**మంగళవారం (22-07-2025):**

అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

**బుధవారం (23-07-2025):**

అల్లురి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

**గురువారం(24-07-2025):**

అల్లురి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

**శుక్రవారం(25-07-2025) :**

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు.

# బిగ్‌బాస్‌కి రోజులు దగ్గరపడ్డట్టే!

రాజ్యాంగబద్ధంగా సాగాల్సిన కార్యనిర్వాహక వ్యవస్థను సొంతం చేసుకొని నేరగ్రస్తం చేసిన పాపం జగన్మోహన్ రెడ్డిదే. మద్యం కుంభకోణంలో పాపాల భైరవుడు జగన్‌రెడ్డిని ఆ బ్రహ్మదేవుడు కూడా కాపాడలేడని సిట్ విచారణలో వెల్లడైంది. జగన్మోహన్‌రెడ్డి ధనదాహం అంతులేనిది. వైసీపీ హయాంలో జరిగిన హేయమైన మద్యం కుంభకోణం దేశంలో ఎక్కడా జరగలేదు. లిక్కర్ స్కాంపై కూటమి ఏర్పాటు చేసిన సిట్ అధికారులు.. మద్యం బాగోతాలను బట్టబయలు చేశారు. ఈ వ్యవహారంలో విస్తుగొలిపే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పటి సీఎం జగన్‌రెడ్డి పాత్ర నేరుగా ఎక్కడా కనిపించకున్నా, ఆదేశాలు మాత్రం తాడేపల్లి ప్యాలెస్‌నుంచే వచ్చేవని, డిస్టిలరీస్‌నుంచి లభించిన ముడుపులు మూలవిరాట్టుకే చేరినట్టు సిట్ నిర్ధారించింది. జగన్ జమానాలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక నిందితుడు జగన్‌రెడ్డికి నమ్మినబంటుగా వున్న ఎంపీ మిథున్‌రెడ్డేనని, ఎంతోమంది మహిళల తాళిబొట్లు తెంచి రూ.3,500 కోట్లవరకు ముడుపులు మేసి, అందులో పెద్దమొత్తం సొమ్మును బిగ్‌బాస్‌కి చేర్చిన బందిపోట్ల నాయకుడు మిథున్‌రెడ్డేనని సిట్ గుర్తించి పక్కా సాక్ష్యాధారాలతో ఆయనను కటకటాల వెనక్కినెట్టింది. ఈ కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ మిథున్‌రెడ్డేనని.. ఆయన ద్వారానే సొమ్ములు మూలవిరాట్టుకు చేరాయని సిట్ తేల్చింది. ఏ కంపెనీ ఎంతెంత కమీషన్ ఇచ్చిందీ, ఎవరికి ఎక్కడ చెల్లించిందీ, ముడుపులు ఏయేరూపాల్లో అందాయో కూడా కోర్టుకు సమర్పించిన చార్జిషీటులో సిట్ పేర్కొంది. డిస్టిలరీలను భయపెట్టి ముడుపులను మొదట 12శాతం నుంచి తరువాత 20శాతానికి పెంచేశారని, డిస్టిలరీలు, సరఫరాదారుల నుంచి వచ్చే ముడుపులను అప్పటి సీఎం జగన్‌కు ముట్టజెప్పినట్లు సిట్ స్పష్టం చేసింది. నెలకు రూ.50-60కోట్ల చొప్పున ఆయనకు అందాయని, మొత్తం రూ.3,500 కోట్లు ముడుపుల రూపంలో వసూలు చేశారని, అందుకు పకడ్బందీ ప్రణాళికలు వేశారని, డబ్బులు ఎక్కడెక్కడికి వెళ్లాయో దర్యాప్తు సంస్థలకు అంతుచిక్కకుండా వివిధ మార్గాల్లో మళ్లించారని సిట్ విచారణలో వెల్లడైంది. జనారోగ్యాన్ని ఫణంగాపెట్టి తమ భోషాణం నింపుకొన్న మూలవిరాట్ ముసుగు తీయాలిప్పుడు. పక్కా వ్యూహంతో మద్యం దందాకు తెరతీసి, మందుబాబుల ఆస్తులు, ఆరోగ్యాన్ని గుల్లచేస్తూ నెత్తుటి కూటికీ ఆశపడిన మిథున్‌రెడ్డి ఇప్పుడు ఊచలు లెక్కబెడుతున్నారు.

జగన్‌రెడ్డి పాలనలో జరిగిన మద్యం విచారిస్తోన్న సిట్ అధికారులకు కళ్లు బైర్లుకమ్మగా, జరిగిన భారీ మద్యం కుంభకోణం చూసి యావత్ దేశం గుండెలు బాదుకొంటోంది. మద్యం కుంభకోణం ఒక్కటి చాలు.. దోపిడిలో జగన్‌రెడ్డి ఎంతటి ఘనాపాటీనో చెప్పడానికి. ఆంధ్రప్రదేశ్‌లో వెలుగుచూసిన మద్యం కుంభకోణం ప్రజల ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, వారి ఆర్థికాన్నీ దెబ్బతీసిన అతిపెద్ద మద్యం స్కామ్‌గా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రముఖ బ్రాండ్లను రాష్ట్రంనుంచి తరిమేసి, జగన్ ముఠా డిస్టిలరీల నుంచే అడ్డమైన బ్రాండ్ల మద్యాన్ని కొనిపించి అభాగ్యుల జీవితాలతో మృత్యుక్రీడలాడింది జగన్ సర్కారు. మద్యం తయారీ, సరఫరా, అమ్మకం అన్నీ తన వాళ్ళపరం చేసి, బార్ల సంఖ్యను పెంచి, వాక్‌ఇన్ స్టోర్లు తెరిచి, బెల్టుషాపుల దందా కొనసాగించి, బార్లు, బెల్టు షాపుల్లో అధిక ధరలతో అనధికారికంగా దోచుకొన్నది రూ.30 వేల కోట్లని సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా మద్యం మంటల్ని ఎగదోసి, లక్షల కుటుంబాల్ని వీధుల పాల్జేసిన పాశవిక పాలన జగన్‌రెడ్డిదే. దేశంలో ఎక్కడాలేని విధంగా మద్యం ధరలతో మందుబాబుల్ని లూటీ చేసి వేల కోట్లు అక్రమంగా వసూలు చేసిన పాపాల భైరవుడి పాపాలు వర్ణించలేము. వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకొని వైసీపీ నాయకుల ఎన్నికల ఖర్చుకూ రూ.250నుంచి 300 కోట్లు పంపిణీ చేశారని, అక్రమంగా వచ్చిన వందల కోట్ల రూపాయల మొత్తాన్ని ఇతర రాష్ట్రాలకు హవాలా ద్వారా తరలించారని సిట్ విచారణలో వెల్లడైంది.

జగన్ ధనదాహానికి పచ్చని కుటుంబాలు ఎన్నో నాశనం అయ్యాయి. 2019 ఎన్నికలు ముందు మద్యాన్ని ఎరులై పారిస్తున్నారని గుండెలు బాదుకొన్న జగన్.. అధికారంలోకి వచ్చాక నాలుక నాలుగు వంకర్లు తిప్పాడు. కమీషన్లకు కక్కుర్తిపడి దేశంలో ఎక్కడా లేని కల్తీ బ్రాండ్ల అమ్మకంతో మహిళల తాళిబొట్లు తెంచుతూ, మద్యం మత్తులో సేద తీరే శ్రమజీవుల బలహీనతను పెట్టుబడిగా మార్చి కాసులపంట పండించుకొన్నాడు. మద్యం తయారీనుంచి విక్రయాల వరకూ మొత్తం వ్యవస్థపై స్వారీచేసిన వైకాపాసురులు తాము కోరినట్టుగా సొమ్మును ముట్టజెప్పడానికి అంగీకరించిన కంపెనీలకే అత్యధిక ఆర్డర్లు ఇచ్చి, డిస్టిలరీలను గుప్పెటపట్టి, బినామీ కంపెనీలు ఏర్పాటు చేసి అత్యంత నాసిరకం మందును జనానికి తాగబోయించారు. కాలకూట విషానికి సమానమైన జె బ్రాండు మద్యం తాగి 2019-24 మధ్యలో ఒక్క తూర్పుగోదావరి జిల్లాలోనే 35-44 ఏళ్ల మధ్య వయసు వాళ్ళు ఏడువేల మందికి పైగా చనిపోయారని డీఆర్డీఏ, సెర్ప్ పరిశోధనలో వెల్లడైంది. 2019 మరియు 2024 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో మద్యం సేవించడం వల్ల కలిగే సమస్యలు చాలారెట్లు పెరిగాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ చేసిన అధ్యయనంలో తేలింది. 2014-2024 మధ్య రోగులకు ఉచిత చికిత్స కోసం ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రవేశాలను అధ్యయనం చేస్తూ, ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన ముగ్గురు వైద్యుల బృందం 2014-19లో 14,026మంది మద్యం సంబంధిత కాలేయ రోగులుండగా, 2019-24 మధ్యలో 29.369 మందికి పెరిగారని కనుగొంది. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో 35-44 ఏళ్ల వయస్సుగల యువతలో కాలేయ రోగులు 4,419 నుండి 9,362కి పెరిగారని, ఇది 100శాతం పెరుగుదలగా ఆరోగ్య శాఖ తన అధ్యయనంలో ఆందోళన వ్యక్తం చేసింది. అదేవిధంగా 2014-19 మరియు 2019-24 మధ్యలో మద్యపాన సంబంధిత నాడీ సంబంధిత రోగులు 1,276 నుండి 12,663కి పెరిగారని తెలిపింది. జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని మద్యం దుకాణాల నుండి తెలిసిన మద్యం బ్రాండ్లు అదృశ్యమయ్యాయని, వాటి స్థానంలో తెలియని లేబుళ్లతో అమ్మకానికి పెట్టారని తెలిపింది. ఆల్కహాల్ సంబంధిత కిడ్నీ రోగులు 49,060 నుండి 90,385కి పెరగడం అంటే 84శాతం పెరుగుదలగా ప్రభుత్వ మరియు ప్రయివేట్ ఆసుపత్రుల ఆరోగ్య డేటాను అధ్యయనం చేసిన ఆరోగ్య శాఖ ముగ్గురు సభ్యుల ప్రత్యేక బృందం వెల్లడించింది.

అంటే ఈ మద్యం కుంభకోణం ఎంత పెద్దదో, ఎన్ని వేల కోట్ల రూపాయలు చేతులు మారాయో, ఎంతమంది ప్రాణాలు గాలిలో కలిసి పోయాయో అర్థం అవుతుంది. ఈ కుంభకోణంలో అవినీతి మాత్రమే కాదు. పాపం కూడా ఉంది. పేదల శవాలమీద పేలాలు ఏరుకుంటారా? ఇంత దారుణంగా స్పిరిట్‌లో నీళ్లు, రంగు కలిపి కాలకూట విషం తాగించి బాగుపడిన వారున్నారా? డబ్బు సంపాదించడానికి ఎన్నో మార్గాలు న్నాయి. అందునా అధికారంలో ఉన్నవారు ఇంత నీచానికి పాల్పడతారా? అధికారంలో ఉండి ఈ స్థాయిలో వ్యవస్థీకృత నేరం చెయ్యడానికి సిగ్గు అనిపించడం లేదా? పేద ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకొనేందుకు నాసిరకం కల్తీ మద్యం సరఫరా చేసి వేలాది ప్రాణాలతో చెలగాటం ఆడారు. మద్య మారీచుడిగా జగన్ సృష్టించిన విష వలయం శవాలతో, జీవచ్ఛవాలతో వ్యాపారం చేసిన జగన్‌రెడ్డికి కఠిన దండనలు పడేలా చూడటమే కాదు. దోపిడీ సొమ్మును కక్కించాలి. ఆ సొమ్మును గరళ మద్యానికి బలైన కుటుంబాల సంక్షేమానికి వినియోగించి బాధితులకు న్యాయం చెయ్యాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది.

- నీరుకొండ ప్రసాద్

# తాడేపల్లి ప్యాలెస్‌కు మద్యం అవినీతి సొమ్ము

- లిక్కర్‌లో వేల కోట్లు దోపిడీ చేశారు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- పెందుర్తి మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు

పెందుర్తి (చైతన్యరథం): జగన్‌రెడ్డి ఐదేళ్ల దుర్మార్గ పాలనలో మద్యంలో వేల కోట్ల అవినీతి జరిగిందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. లిక్కర్ డాన్ జగన్‌రెడ్డి అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పెందుర్తి మండలం గుర్రంపాలెం గ్రామంలో పెందుర్తి టీడీపీ ఇన్‌చార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ తెలుగుదేశం, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంల ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ల పాటు అరాచక పాలన సాగిందని అన్నారు. 2019 తర్వాత రాష్ట్రం పేరు చెప్తే ఇతర రాష్ట్రాల వారు భయపడే పరిస్థితిని తీసుకువచ్చారని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను జగన్‌రెడ్డి చిన్నాభిన్నం చేస్తే...నేడు ముఖ్యమంత్రి చంద్రబా బు చక్కబెడుతూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం 12 లక్షల కోట్లు అప్పుచేసిందని.. పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో పరిశ్ర మలు, పారిశ్రామిక వేత్తలు మన రాష్ట్రానికి తరలివస్తున్నారని, రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని అన్నారు. చంద్రబాబు వంటి అనుభవం ఉన్న ముఖ్యమంత్రి ఉండడం ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలు అందు తున్నాయా.. లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ తమకు పథకాలు అందుతున్నాయని చెప్పడంతో మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. రానున్న నాలుగు ఏళ్ల కాలంలో 20 లక్షలు ఉద్యోగాలు యువతీ, యువకులు అందజేయాలనే లక్ష్యంగా ముందుకు సాగు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థుల భవితకు సోపానాలు

**సాంఘిక సంక్షేమ వసతిగృహాలు**

**మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి**



నంద్యాల (చైతన్యరథం): పేద విద్యార్థుల భవితకు సాంఘిక సంక్షేమ వసతిగృహాలు సోపానాలుగా నిలుస్తున్నాయని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఆయన సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాతో కలిసి స్థానిక గిరినాథ్ సెంటర్‌లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల పోస్ట్ మెట్రిక్ వసతిగృహం 1,2ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ప్రతిరోజు బాలికలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా? వసతిగృహాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమాన్ని అందిపుచ్చుకుని పేద విద్యార్థులు ముఖ్యంగా బాలికలు ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం వసతిగృహంలోని బాలికలతో కలిసి మంత్రి, కలెక్టర్ రాజకుమారి గణియా భోజనం చేసి ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారులు, హాస్టల్ వార్డెన్స్, వసతిగృహ నిర్వాహకులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం మద్యంతో జగన్‌రెడ్డి చెలగాటం

- దోషులెంతటి వారైనా చర్యలు తప్పవు
- చట్టం తన పని తాను చేసుకుపోతుంది
- వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



ఒంగోలు (చైతన్యరథం): నాసిరకం మద్యం అమ్మకాల ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్ అండ్ కో విషయంలో చట్టం తన పని తాను చేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో సోమవా రం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని 36వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లిన మంత్రి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులకు వివరించారు. స్థానిక వెంకటేశ్వర కాలనీలో రూ.4.80 కోట్లతో నిర్మించిన 3311 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ లో రూ.3.80 కోట్లతో నిర్మించనున్న 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌కు, రూ.10.50 కోట్లతో చేపట్టబోయే ఆర్డీఎస్ఎస్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ నాసిరకం మద్యం తో ప్రజలను మోసం చేసి ప్రజల ప్రాణాలు గాల్లో కలిసేలా చేశా రని విమర్శించారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా పెద్ద మొత్తంలో ప్రజా ధనాన్ని లూటీ చేశారని మండిపడ్డారు. లిక్కర్ స్కాం దోషు లు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. లిక్కర్ స్కాం కేసులో సూత్రధారులు, పాత్రధారులు ఎవరూ కూడా తప్పించు కోలేరని వివరించారు.

**స్మార్ట్ మీటర్లు బిగించం**

వ్యాపార, పారిశ్రామిక సంస్థల అవసరాల కోసమే స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నట్లు స్పష్టం చేశారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లను బిగించేది లేదని తేల్చి చెప్పారు. స్మార్ట్ మీటర్ బిగింపుతో అధిక బిల్లులు వస్తున్నాయనే ప్రచారాన్ని కొట్టిపారేశా రు. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల వినియోగంలో చిన్న చిన్న ఇబ్బందులు ఎదురైతే.. ప్రభుత్వం బాధ్యత తీసుకుని పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని విమర్శించారు. అస్తవ్యస్తమైన విద్యుత్ శాఖను కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గాడిలో పెడు తున్నామన్నారు. లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు రూ.6 వేల కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు.

**విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారు**

వైసీపీ నేతలు విద్యావ్యవస్థలోనూ రాజకీయాలకు పాల్పడి భ్రష్టు పట్టించారని ఆరోపించారు. విద్యార్థులకు ఇచ్చే బ్యాగులు, పుస్తకా లపై జగన్‌రెడ్డి బొమ్మలు వేస్తూ నాణ్యతలేని వస్తువులను పంపిణీ చేశారని మండిపడ్డారు. మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దామ చర్ల జనార్దన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీ.ఎన్ విజయ్‌కుమా ర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిట్టీలు కట్టించుకుని టోకరా

- రూ.5 కోట్లతో ఉడాయించారు
- ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల





మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ దేగల ప్రభాకర్ అర్జీలు స్వీకరించారు. గత 15 సంవత్సరాలుగా చిట్టీల పేరుతో తమ వద్ద నమ్మకంగా చిట్టీలు కట్టించుకుంటున్న కోటేశ్వరమ్మ దాదాపు రూ. ఐదు కోట్లకు పైగా వసూలు చేసుకుని 200 మందిని పైగా మోసం చేసి పారిపోయిందని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెంది న షేక్ సుభాని, గాలి నాగమని, తురకా వెంకన్నతో పాటు మరో 30 మందికి పైగా బాధితులు ఫిర్యాదు చేశారు. ఆమెపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తనకు ఇవ్వాల్సిన డబ్బులు అడితే తన బావమరుదులు తనను కొట్టి చంపుతామని బెదిరిస్తున్నారని గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన లక్ష్మీ దీపక్ ఫిర్యాదు చేశారు. తనకు ప్రాణ రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

తాను కొనుగోలు చేసిన భూమిలో అక్రమంగా తవ్వకాలు జరిపి ఇసుకను ఎత్తుకెళుతూ పొలాన్ని గుంతలమయంగా మార్చా రని బాపట్ల జిల్లా బాపట్లకు చెందిన కె.పరమేశ్వరరావు ఫిర్యాదు చేశారు. తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫోర్జరీ డాక్యుమెంట్లతో తన పొలాన్ని కొట్టేయాలని చూస్తు న్నారని పల్నాడు జిల్లా నకరికల్లు మండలం కండ్లగూడ గ్రామానికి చెందిన చంద్ర రవీంద్రబాబు తెలిపారు.. తన పొలానికి దొంగ డాక్యుమెంట్లు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న తనకు సూపర్‌వైజర్ పోస్ట్ ఇప్పిస్తానని ముద్రబోయిన వెంకట్ తన వద్ద రూ.3 లక్షలు తీసుకుని మోసం చేశాడని ఏలూరు జిల్లా చింతలపూడి మండలం శివాపురం గ్రామానికి చెందిన సరోజిని ఆవేదన వ్యక్తం చేసింది. అతనిపై చర్యలు తీసుకుని డబ్బులు ఇప్పించాలని వేడుకున్నారు

## గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో..

# వందశాతం సీట్లు భర్తీ చేయాలి

- ఇందుకోసం అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి
- రూ.9.23 కోట్లతో నంద్యాల జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు
- పేద విద్యార్థుల కోసం మా ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది
- గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ
- మంత్రి డా. డోలా శ్రీ వీరాంజనేయ స్వామి




నంద్యాల (చైతన్యరథం): వసతి గృహాల్లో వంద శాతం సామర్థ్యం మేరకు పిల్లలు ఉండేలా చర్యలు తీసుకోవాలని.. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పూర్తి స్థాయిలో పిల్లలు ఉండేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ వీరాంజనేయ స్వామి ఆదేశించారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ, ఎస్సీ కార్పొరేషన్, గ్రామ, వార్డు సచివాలయాల అంశాలపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో వసతి గృహాల మరమ్మత్తులకు సంబంధించి రూ.9.30 కోట్ల నిధులను విడుదల చేశామన్నారు. పనులన్నీ నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ వసతి గృహాల్లో కొన్నిచోట్ల వంద శాతం పైగా సీట్లు భర్తీ చేసినందుకు జిల్లా కలెక్టర్‌ను, యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ పోస్ట్, ప్రీ మెట్రిక్ వసతి గృహాల్లో పిల్లలను చేర్చడం శుభపరిణామం అన్నారు. అదే విధంగా ఇంకా ఎక్కువ సీట్లు కావాలని కూడా దరఖాస్తులు వస్తున్నాయని, అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో వేల్పనూరు, వెంకటాపురం, శ్రీశైలం, ఆత్మకూరు, నందికొట్కూర్, డోన్, బనగానపల్లి, నంద్యాల, కోవెలకుంట్ల వసతి గృహాల్లో తక్కువ శాతం అడ్మిషన్స్ ఉన్నాయని, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వంద శాతం విద్యార్థులు ఉండేలా చూడాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి వసతి గృహ సంక్షేమ అధికారులు కట్టుబడి ఉండాలన్నారు. అదే విధంగా ఉపాధ్యాయులు కూడా స్పెషల్ క్లాసులు నిర్వహించి చదువులో వెనుకబడి ఉన్నవారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా వసతి గృహాల్లో రాత్రి వేళల్లో పోలీసు పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు జిల్లా ఎస్పీకి లేఖ రాయాలని కలెక్టర్‌కు మంత్రి సూచించారు. అదే విధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ల వివరాలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా విద్యార్థినిల వసతి గృహాల్లో మగవారు పని చేస్తుంటే వెంటనే తొలగించాలని, కేవలం మహిళా సిబ్బంది మాత్రమే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనారోగ్యం లేదా ఇతరత్రా కారణాలతో వసతిగృహాల్లోని విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయంలో వారు ఇంటికి చేరుకునే వరకు వసతి గృహాల వార్డెన్లు, ఏఎస్‌డబ్ల్యుఓలు బాధ్యత తీసుకోవాలన్నారు. అదే విధంగా తల్లిదండ్రులకు మెసేజ్ ఇవ్వాలని సూచించారు. డా.బీఆర్ అంబేద్కర్ గురుకులానికి సంబంధించి వసతి గృహాల్లో రక్త హీనత ఉన్న విద్యార్థినిలకు సరైన పోషకాలు అందజేయాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖకు సంబంధించి ప్రతి సోమవారం ఉమ్మడి జిల్లాలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలని సంబంధిత శాఖ అధికారిని మంత్రి ఆదేశించారు. అదే విధంగా గురుకులం పాఠశాలలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

**త్వరితగతిన నిర్మాణాలు**

వసతి గృహాల్లో సంబంధిత శాఖలు చేపడుతున్న నిర్మాణాలపై పూర్తి స్థాయిలో మంత్రి సమీక్ష నిర్వహించి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. అదే విధంగా అన్ని వసతి గృహాలకు దోమ తెరలు ఏర్పాటు చేయడంతో పాటు వాష్ రూమ్స్‌లో లైట్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. వసతి గృహాల ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. వసతి గృహాలకు ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసి, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల్లో చదువుకునే పదో తరగతి విద్యార్థులు 5 మంది, జూనియర్ ఇంటర్మీడియట్ లో 124 మంది, ద్వితీయ ఇంటర్లో 31 మంది ఫెయిల్ అయ్యారని, దీనిపై హాస్టల్ వార్డెన్స్, ఏఎస్‌డబ్ల్యూఓ లను కారణాలు అడిగి తెలుసుకుని తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. పిల్లలను ఉత్తీర్ణులను చేసే బాధ్యత మీపై ఉందని పేర్కొన్నారు. ఇటీవల ఇంటర్, టెన్త్‌లో మార్కులు బాగా వచ్చిన పిల్లలకు నగదు పురస్కారం అందజేశామని, ఇది ఇతర పిల్లలకు ప్రోత్సాహంగా పనిచేస్తుందన్నారు. వసతి గృహాల్లో ఉండే వారికి రక్తహీనత లేకుండా చూడాలని, వ్యాధులు సోకకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించి చర్యలు తీసుకోవాలని, అలాగే పాముకాటు, కుక్క కాటు, ఎలుక కాటులకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో ఉన్న షాపు కాంప్లెక్స్ భవనాలన్నింటికీ పెయింటింగ్స్ వేయించి రెంట్లకు ఇవ్వాలన్నారు. జిల్లాలో మొత్తంగా ఏడు షాపింగ్ కాంప్లెక్సులు, 57 షాప్స్ ఉన్నాయని, ఇందులో 46 నిర్వహణలో ఉన్నాయన్నారు. మిగిలిన వాటిని కూడా అవసరమైన మరమ్మత్తులు చేయించి నిర్వహణలోకి తీసుకురావాలని చెప్పారు. జిఎస్‌డబ్ల్యూఎస్ కు సంబంధించి ఏబీసీ కేటగిరీలో డిజిగ్నేటెడ్ పోస్టులన్నీ భర్తీ చేశామన్నారు. వికలాంగ శాఖ ద్వారా త్రీ వీలర్ ట్రై సైకిల్ ఇస్తున్నామని, అవే కాకుండా ఆర్టిఫిషియల్ కాళ్లు, చేతులు, వినికిడి మిషన్లు కూడా ప్రభుత్వం అందజేస్తుందని ఈ విషయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని వికలాంగ శాఖ అధికారులను ఆదేశించారు. చెవిటి, మూగ పాఠశాలల్లోని బాత్రూంల్లో కాలింగ్ బెల్స్ ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. గురుకుల విద్యార్థులకు ప్రమాదం జరిగితే సాంత్వన పథకం కింద మూడు లక్షలు ఇస్తున్నామని, సంక్షేమం కింద హెల్త్ వింగ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వసతిగృహాల్లోని పిల్లల సంక్షేమంపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిధులు కేటాయిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసి ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకంగా నిలిపేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని మంత్రి డా. స్వామి పేర్కొన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో ఫీడర్ స్కూల్స్ కాలేజీలను కోఆర్డినేట్ చేసి వాటిని బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు

## ప్రవాసాంధ్రులకు శ్రీవారి దర్శన భాగ్యం

- 100 టీటీడీ బ్రేక్ దర్శనాలకు అనుమతి
- ఏపీఎన్ఆర్‌టీ విజ్ఞప్తి మేరకు నిర్ణయం
- వెబ్‌సైట్‌లో బుక్ చేసుకునే అవకాశం

అమరావతి(చైతన్యరథం): ప్రవాసాంధ్రులు సులభంగా తిరుమ ల శ్రీవారి దర్శనం పొందే భాగ్యం కలగనుంది. ఏపీఎన్ఆర్టీఎస్ (ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ) అధ్యక్షుడు రవి వేమూరి నేతృత్వంలో ఆ సంస్థ ప్రతినిధులు గత ఫిబ్రవరిలో ముఖ్య మంత్రి చంద్రబాబును కలిసి ప్రవాసాంధ్రులకు వీఐపీ బ్రేక్ దర్శన టికెట్ల కోటా పెంచాలని విజ్ఞప్తి చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ కోటా రోజుకు 50 టికెట్లుగా ఉండేది. అయితే వైసీపీ పాలనలో దాన్ని 10కి తగ్గించడంతో విదేశాల నుంచి వచ్చే ప్రవాసాంధ్ర శ్రీవారి భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి రోజుకు 100 వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లు ఇవ్వాలని టీటీడీకి సూచించారు. టీటీడీ బ్రేక్ దర్శనాల సేవను పొందాలను కునే ప్రవాసాంధ్రులు ముందుగా www.apnrts.ap.gov.in వెబ్‌సైట్‌కు వెళ్లి ఉచితంగా సభ్యత్వం నమోదు చేసుకోవాలి. నమోదు సమయంలో వారు ఉన్న దేశానికి సంబంధించిన వీసా, వర్క్ పర్మిట్, రెసిడెన్స్ ప్రూఫ్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వివరాలు ఇవ్వాలి. వెబ్‌సైట్‌లో మూడు నెలల శ్రీవారి దర్శన స్లాట్లు కనిపిస్తాయి. అందులో తమకు కావాల్సిన తేదీకి స్లాట్ బుక్ చేసుకోవచ్చు. భక్తుల రద్దీ ఆధారంగా టీటీడీ టికెట్లను కేటాయిస్తుంది. టికెట్లు లభించిన వారికి తిరుమలలోని ఏపీఎన్ఆర్‌టీఎస్ పీఆర్వో ద్వారా వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తారు. మరిన్ని వివరాలకు ఏపీఎన్ఆర్ టీఎస్ వెబ్‌సైట్‌ను సంప్రదించ వచ్చని ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ కో ఆర్డినేటర్, ఏపీఎన్ఆర్‌టీ మాజీ డైరెక్టర్ చప్పిడి రాజశేఖర్ తెలిపారు.

## అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు

- జగన్‌రెడ్డి అండ్ కో వికృత చేష్టలు
- రోజా 10 రోజుల్లో జైలుకు వెళ్లడం తథ్యం
- ఏ శాఖల్లో అవినీతికి పాల్పడిందో తేలుస్తాం
- తిరుపతి ఉపఎన్నిక దొంగ ఓట్ల లెక్కా తేలుస్తాం
- శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు



తిరుపతి (చైతన్యరథం): ఏపీలో అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ అండ్ కో బ్యాచ్ వికృత చేష్టలతో కుట్రలకు పాల్పడుతుందని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు మండిపడ్డారు. గత వైసీపీ హయాంలో వారు చేయలేని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా చేపడుతుందనే అక్కసుతోనే వ్యూహాత్మకంగా కుట్రలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి రాకతో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు, పెట్టు బడులు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చేం దుకు కూటమి ప్రభుత్వం ఎక్కడా రాజీపడకుండా సుపరిపాలన అందిస్తుంద న్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు రావడం, యువతకు ఉద్యోగావకాశాలు లభించడాన్ని చూసి సైకో జగన్‌రెడ్డి ఓర్వలేక గత మూడు నెలలుగా అకృత్యాలకు పాల్పడుతున్నారని విమర్శిం చారు. మాజీ మంత్రి రోజా తన శాఖల ద్వారా చేసిన అభివృద్ధి శూన్యం. సభ్యసమాజం తలదించుకునేలా నోరు పారేసుకోవడమే ఆమె పని. మహిళామూర్తులను కించపరిచే రోజే మహిళల గురిం చి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తిరుపతి నుంచి మంత్రి అయిన రోజా తిరుపతికి ఒక్క పరిశ్రమ, స్పోర్ట్స్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఏమైనా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. నీ హయాంలో నువ్వు చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా అని సవాల్ విసిరారు. తెలుగు జాతి నీ బూతులకు సిగ్గుపడుతుంది. నీ వేషాలు సినిమాల్లో వేసు కోవాలి.. ఎవరి దగ్గరపడితే అక్కడ వేషాలు వేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మరో 10 రోజుల్లో రోజా కూడా జైలుకు వెళ్లడం తప్పదని తెలిపారు. తాను పనిచేసిన ఏయే శాఖల్లో అవినీతికి పాల్పడిందో అన్నీ తేలుస్తామని స్పష్టం చేశారు. చట్టపరంగానే ప్రతిఒక్కరిపైనా చర్యలుంటాయని వివరించారు. వైసీపీకి దొంగల పార్టీ అని ముద్రపడటానికి తిరుపతి ఉప ఎన్ని కలే కారణమని, దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా లేఖ రాశామన్నారు. తిరుపతి ఉపఎన్నికల్లో 35 వేల దొంగ ఓట్ల ప్రక్రి య జరిగిన దానిపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందన్నారు. ఈ విషయంలో ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, శ్రీకాళహస్తి మండలం టీడీపీ అధ్యక్షుడు కృష్ణయాదవ్, తెలుగుయువత నాయకులు తోట వాసు, రంజిత్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పి-4 కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం):స్థానిక ఆనం కళా కేంద్రంలో సోమవారం సాయంత్రం జరిగిన పి-4 (పబ్లిక్ ప్రయివేటు - పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి మాట్లాడారు. సచివాలయ సిబ్బంది, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. 'మార్గదర్శి-బంగారు కుటుంబం.. పీ4-జీవో పావర్టీ' అనే బృహత్తర కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. పి-4 కార్యక్రమాన్ని సమర్ధవతంగా పూర్తి చేస్తే అందుకు సహకరించిన మనందరి జన్మ చరితార్థమవుతుందన్నారు. కెరీర్లో ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకోవాలో తెలియక చాలామంది అవకాశాలు వినియోగించుకోలేకపోతున్నారని, వారందరికీ మాటసాయం, ఆర్థిక సాయం చేసి.. వారి కెరీర్‌ను డిజైన్ చేయాలని పిలుపిచ్చారు. మీ తెలివితేటలు, ఆలోచనలు, సంపదతో కుటుంబాలను, సమాజాలను మార్చగలిగితే దానివల్ల వచ్చే గౌరవం, తృప్తి.. ఇక దేనివల్లా రావన్నారు. పేదల జీవితాల్లో మార్పు రావాలంటే ఏం చేయాలో చేయండి. తెలుగు జాతిని తెలివైన జాతిగా తయారుచేసే బాధ్యత మార్గదర్శులకు అప్పజెప్పాలని పిలుపునిచ్చారు. మార్గదర్శకులను ఎంపిక చేసి ఆ వివరాలను తమకు చెబితే వారితో మాట్లాడి పేదలను ఆదుకునేలా తాము ప్రణాళిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలపాలిట ఓ వరం



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం మండలం, కురుపాం గ్రామానికి చెందిన నందిస శ్రీదేవి అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నందిస శ్రీదేవికి రూ.53,836 ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అడ్డాకుల నరేష్, నాయకులు సుకేష్ చంద్ర పండా, ప్రసాదరావు, మౌళి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**●ఎమ్మెల్యే విజయచంద్ర ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం**



బలిజిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బలిజిపేటలో సోమవారం మధ్యాహ్నం సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా బలిజిపేట వీధిలో ఇంటింటికి వెళ్లి తెదేపా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చెశారు. ఈ సందర్భంగా బలిజిపేటలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. వైసీపీ పార్టీ శవ రాజకీయాలు చేసినందునే 151 నుంచి 11 సీట్లకు దిగిపోయారని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలించిన ఐదేళ్ళు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. వైసీపీ నాయకులు ఇంటింటి ప్రచారానికి వస్తే తెలుగు దేశం చేసిన అభివృద్ధి గురించి తెలియజేసి వారిని నిలదీయాలన్నారు. అన్నం పెట్టె అన్నా కాంటీన్లను కూల్చివేసి చరిత్ర హీనుడయ్యారన్నారు. గత ప్రభుత్వం ఒకరికే అమ్మబడి పథకాన్ని ఇస్తే తమ ప్రభుత్వం లో ఇంటిలో ఉన్న అర్హులందరికీ తల్లి వందనం నిధులు అందజేశామ్మన్నారు. దోచుకో దోచుకో నినాధంతో గత ఎమ్మెల్యే నియోజవర్గంలో పాలన చేశారని అతనికి ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. బలిజిపేటను ధత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలోని అన్ని స్మశాన వాటికలను అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బీ. రామ్మోహన్, వెంకటనాయుడు, పాపినాయుడు, రాజశేఖర్,రాంబాబు, శంకరరావు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు పాలన



మంగళగిరి 18వ వార్డులో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి



రామచంద్రునిపేటలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న టీడీపీ శ్రేణులు



దర్శిలో ఇంటింటికి ప్రచారం చేపడుతున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ



కనిగిరిలోని కమ్మవారిపల్లెలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముక్కు



మైలవరం నియోజకవర్గంలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత



మడకశిరలో మంత్రులు అనిత, సవితతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



ఉదయగిరిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



కావలిలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రచారం



నిడదవోలులో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో తొలి అడుగు కార్యక్రమంలో శ్రేణులు



కోరుకొండలో బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో ప్రచారం



రాప్తాడులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు



గిద్దలూరులో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రచారం



పార్వతీపురంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే తోయక జగదీశ్వరరావు



జమ్మలమడుగు పెద్దముడియం మండలం, పెద్దపసువుల గ్రామంలో భూపేష్ పర్యటన



పుట్టపర్తిలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న పల్లె సింధూరరెడ్డి



ఒంగోలులో ప్రచారం చేపడుతున్న మంత్రి గొట్టిపాటి రవి, ఎమ్మెల్యే దామచర్ల

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# జగన్ ఆర్థిక ఉగ్రవాది అని మళ్లీ తేలింది

- రూ.3200 కోట్లు కొట్టేసిన జగన్‌ను వెంటనే అరెస్టు చేయాలి
- పిఠాపురం టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మ డిమాండ్



పిఠాపురం (చైతన్యరథం): అధికారాన్ని అడ్డం పెట్టుకొని లిక్కర్ స్కాంలో రూ.32,000 కోట్ల కుంభకోణం జగన్ చేశారని, నెలకు రూ.60 కోట్లు సీఎం హోదాలో ఉండి మద్యం కమిషన్ ద్వారా సంపాదించడాంటే ఏ స్థాయిలో సీఎం కుర్చీని అపవిత్రం చేశాడో అర్థం చేసుకోవచ్చునని పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎస్‌వీఎస్ వర్మ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... జగన్ సంపాదించిన అక్రమ ఆస్తులన్నీ కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదల సంక్షేమ పథకాలకు ఖర్చు పెట్టాలి, జగన్ లాంటి ఆర్థిక ఉగ్రవాది సమాజంలోనూ, రాజకీయాల్లో ఉండడానికి ఏమాత్రం వీల్లేదన్నారు. చట్టాలను అడ్డుపెట్టుకొని బెయిల్ ద్వారా బయటికి వచ్చి 11ఏళ్ల నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న వ్యక్తి, దేశంలో ఎవరూ లేరని, ఇలాంటి చీడపురుగు సమాజంలో లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు సంపాదించారని, రూ.43 వేల కోట్లు ఈడీ జప్తు చేసిందని ఈ కేసులో జగన్ 16 నెలల పాటు జైల్లో ఉన్నారని, మరోసారి రూ.3200 కోట్ల మద్యం స్కాంకు పాల్పడి మరోసారి తానొక ఆర్థిక ఉగ్రవాదినని నిరూపించుకున్నారని అన్నారు. జగన్ చేసిన మద్యం కుంభకోణం గురించి తెలిసి దేశం మొత్తం నోరెళ్లబెడుతుందని, అవినీతి చేయడమంటే జగన్‌కు మంచినీళ్ల ప్రాయంగా మారిందన్నారు. దేశం అన్నా, చట్టాలన్నా, జైలు అన్నా జగన్‌కు ఏమాత్రం భయం లేకుండా అలవోకగా అవినీతికి పాల్పడుతున్నాడని అన్నారు. జగన్ అక్రమంగా సంపాదించిన సొమ్మును వెంటనే స్వాధీనం చేసుకోవాలని వెంటనే ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# గౌడ, శెట్టిబలిజ కళ్యాణ మండప నిర్మాణాన్ని పూర్తిచేసే బాధ్యత నాది : మంత్రి నిమ్మల

- రూ. 3 కోట్లతో పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పితాని, వీరంకి గురుమూర్తి



ఆచంట (చైతన్యరథం): పూలపల్లి ప్రాంతంలో గత టీడీపీ ప్రభుత్వంలో రూ కోటిన్నరతో తలపెట్టిన గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండప నిర్మాణం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పూలపల్లిలో రూ.3కోట్లతో కళ్యాణ మండప పునర్నిర్మాణ పనులకు మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మంత్రి రామానాయుడు అధ్యక్షత వహిస్తూ గత టీడీపీ ప్రభుత్వంలో కళ్యాణ మండపం నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు కోటి రూపాయలు మంజూరు చేయగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అప్పట్లో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం పూర్తయిందని, మరో విడత 50 లక్షలు మంజూరైన వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రూపాయి పని కూడా నోచుకోక వెనక్కి వెళ్ళిపోయాయి అన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన కళ్యాణ మండపం పూర్తి చేస్తానని ఎన్నికల సమయంలో మాట ఇవ్వడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో పాలకొల్లు వచ్చిన చంద్రబాబు, యువ గళం యాత్రలో లోకేష్‌ల దృష్టికి తీసుకువెళ్లగా నిధులు మంజూరుకు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ సంక్షేమ శాఖలో నాలుగు కోట్లు బడ్జెట్ ఉంటే మూడు కోట్లు నిధులు తీసుకువచ్చా అన్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎమ్మెల్యేగా గెలిచాను అంటే బీసీ, ఎస్సీ లేనని అందులో గౌడ శెట్టిబలిజ ప్రధాన పాత్ర పోషించారు అన్నారు. నన్ను ఆశీర్వదించిన మీ రుణం తీర్చుకునేలా కళ్యాణ మండపం పూర్తి చేసి త్వరలోనే ప్రారంభోత్సవం జరుపుకునేలా ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. తెలుగుదేశం అంటే బీసీలని, బీసీలు అంటే తెలుగుదేశం అని అందులోనూ అత్యధికంగా గౌడ శెట్టిబలిజ సామాజికవర్గీలు అండగా ఉంటారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ... గౌడ శెట్టిబలిజ సామాజికవర్గానికి అన్ని వసతులతో కూడిన కళ్యాణం మండప నిర్మాణం జరుగుతుందంటే మంత్రి రామానాయుడు కృషియేనని అభినందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పటికీ బడ్జెట్‌లో ఉన్న నాలుగు కోట్లలో మూడు కోట్లు తీసుకువచ్చారంటే కష్టతరమైనదేనన్నారు. మన సామాజిక వర్గానికి అండగా ప్రేమగా నిలిచే మంత్రి రామానాయుడు ను పార్టీలకు అతీతంగా మనమంతా ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కళ్యాణ మండప నిర్మాణాన్ని ఆయన పూర్తి చేస్తారని నమ్మకం నాకు ఉందని ఎమ్మెల్యే పితాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమంతో పాటు సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

మైలవరం (చైతన్యరథం): ప్రజాసంక్షేమంతో పాటు సమగ్రాభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని రాయనపాడు గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సోమవారం సాయంత్రం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి వారికి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయా? వివిధ పథకాల వల్ల లబ్ధి చేకూరిందా..? లేదా..? అంటూ ఆరా తీశారు. తల్లికి వందనం, దీపం పథకం కింద సొమ్ము జమ అయిందా? అంటూ లబ్ధిదారులను ప్రశ్నించారు. పింఛన్లు ప్రతి నెల సక్రమంగా అందుతున్నాయా? అంటూ అడిగారు. సంక్షేమ పథకాల అమలు వల్ల లబ్ధిదారులైన ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో దార్శనికులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏపీని ప్రగతి బాటలో పయనింప చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి గ్రామస్తుల నుంచి ఘనస్వాగతం లభించింది. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# పదవులు అలంకరించడం అలంకార ప్రాయానికి కాదు... అభివృద్ధి చేసి చూపించాలి : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట (చైతన్యరథం): స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న తోట నరసింహం నిన్న తోట నరసింహం విలేకరుల సమావేశంలో మాట్లాడిన అంశాలపై వివరణ ఇచ్చారు. ముఖ్యంగా తను చేసిన ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ, పార్లమెంట్ ఫ్లోర్ లీడర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అంటూ సంబోధించుకుంటున్నారు తప్ప వాటి వల్ల ఈ ప్రాంతానికి ఏ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారో తెలియజేయాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ముఖ్యంగా 2014 ఎన్నికల్లో వైసీపీ తరపున గెలిచి తెలుగుదేశం పార్టీలో నియోజకవర్గ అభివృద్ధి కోసం మారడం జరిగిందని అప్పుడు నాతో పోటీ ఎంపీగా తెలుగుదేశం పార్టీలో నరసింహం కొనసాగుతున్నారని ఎంపీగా నాకు ఏమాత్రం సహకారం అందివ్వలేదని జగ్గంపేట నియోజకవర్గం 350 కోట్ల రూపాయలతో మల్లవరం ఎత్తిపోతల పథకం, రింగ్ రోడ్డు, సామర్లకోట గోకవరం రోడ్డు, కిర్లంపూడి సామర్లకోట రోడ్డు ఈ మూడు రోడ్లు పూర్తి చేస్తే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని కానీ అప్పటి ఎంపీగా ఉన్న తోట నరసింహం రాజుపాలెం రామవరం రోడ్డు అడిగాడు గాని దానిపై దృష్టి పెట్టక బాధ్యత లేక ఎక్కడికి పోయిందో తెలియదని అన్నారు. ఇప్పటికీ ఆ రోడ్డు పరిస్థితి ఎలా ఉందో మీ అందరికీ తెలిసిన విషయంకదా అని అన్నారు. ఆ రోడ్లో రామవరం లో పెద్ద పెద్ద గుంతలు ఉంటే వాటిని గ్రావెల్ బూడిదతో పోర్చుటం జరిగిందని నువ్వు రోజు ఆ రోడ్డు మీద వస్తున్నావ్ ఒక్కసారైనా దృష్టి పెట్టావని అడిగారు. మోడల్ డిగ్రీ కాలేజ్ తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నావ్ ఎక్కడో జగ్గంపేటకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతం జటాత్రి కొండపై 25 సెంట్లు శంకుస్థాపన చేసి విద్యార్థులు విద్యార్థునులు వెళ్లడానికి అవకాశం లేని ప్రాంతం కావడంతో అప్పటి జగ్గంపేట వైస్ ప్రెసిడెంట్ కోర్టుకు వెళ్లి దాన్ని నిలుపుదల చేయటంతో మళ్లీ జగ్గంపేట నడిబొడ్డులో సర్వాంగ సుందరంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో శంకుస్థాపన చేయటమే కాకుండా ఒక సంవత్సరంలో పూర్తి చేసి మళ్లీ ఆయనతోనే ప్రారంభించడం జరిగిందని అన్నారు.

# ప్రజలు విశ్వాసానికి నిదర్శనం కూటమి ప్రభుత్వ సుపరిపాలన

- కాకినాడలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రచారం




కాకినాడ (చైతన్యరథం): ప్రతి ఇంటికి సంక్షేమం తీసుకెళ్లాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని, ఆంధ్ర రాష్ట్రంలో కొనసాగుతున్న సుపరిపాలనే ప్రజల విశ్వాసానికి నిదర్శనమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక 21 వ డివిజన్ నందు ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందించి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెరుగైన పరిపాలన వైపు ముందడుగు వేస్తోందని, ప్రతి కుటుంబానికి విద్య, వైద్యం, ఉపాధి పూర్తి స్థాయిలో కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పసగడుగుల శేషగిరిరావు, బూడి ప్రకాష్, సయ్యద్ అలీ, తెప్పల రామలింగేశ్వరరావు, మండపాక దుర్గాప్రసాద్, తాడిచర్ల వెంకటేశ్వరరావు, అన్వర్, ఇమామ్ సాహెబ్, ఇమంది చంద్రరావు, మజ్జి దుర్గాప్రసాద్, ఆయేషా, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ రూరల్ మండలంలో పర్యటించి... పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే
- భారీ వర్షాలు దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచన

గుడివాడ (చైతన్యరథం): రైతాంగ సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గ్రామాల్లో రైతులు ఎదుర్కొనే సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలంలోని తట్టివర్రు, రామనపూడి, శిపూడి గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, డ్రైనేజీ, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలిసి గ్రామాల్లోని పంట పొలాలు, కెనాల్స్‌ను ఆయన పరిశీలించారు. పర్యటనలో భాగంగా స్థానిక రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తెలిపిన సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో రైతాంగ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రైతన్నల సంక్షేమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. భారీ వర్షాల దృష్ట్యా అధికార యంత్రాంగాన్ని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. గ్రామాల్లో రైతులకు ఏ చిన్న సమస్య తలెత్తిన.... స్థానికంగా ఉన్న కూటమినేతలు లేదా, నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. వ్యవసాయ సీజన్లో రైతులకు మంచి దిగుబడి సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, భారీ వర్షాల నేపథ్యంలో రైతులకు కూడా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు గోకవరపు సునీల్, చేకూరు జగన్మోహన్ రావు, చినబాబు, కైలే కాళిదాస్ ఫణి తదితరులు ఎమ్మెల్యే రాము పర్యటనలో పాల్గొన్నారు.



## పేదలకు కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు అండగా ఉండాలి : చీఫ్ విప్ జీవీ

●తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతిఒక్కరికీ గుర్తింపు ఉంటుంది

●నూజెండ్ల పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గంలో పేదలు, అవసరంలో ఉన్నవారికి కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతిఒక్కరికీ గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు, నూతన పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, వికలాంగులకు సదరం సర్టిఫి కేట్లు... ఇలా అన్ని అంశాల్లో అర్హులైన అవసరంలో ఉన్నవారికి సహాయకారిగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వినుకొండ నియోజకవర్గంలోని నూజెండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) త్రిసభ్య కమిటీ ఛైర్మన్, పర్సన్ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పీఏసీఎస్ ఛైర్మన్ గా బచ్చు అంజిరెడ్డి, సభ్యులుగా గంగినేని బ్రహ్మయ్య, మందా ఏసు ప్రమాణస్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కష్టపడితే పదవులు వాటంతట అవే వస్తాయి అనడానికి అంజిరెడ్డి, కమిటీ సభ్యులే నిదర్శనం అన్నారు. గడిచిన వైకాపా ప్రభుత్వంలో నిర్భంధాలు లెక్క చేయకుండా తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా వారంతా ఎంతో సమర్థంగా పనిచేశారని, అందుకు గుర్తింపుగానే ఇప్పుడు సొసైటీ పదవులు వరించాయన్నారు. సహకార సంఘాలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన పాలకవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. అయిదేళ్ల వైకాపా పాలనలో సొసైటీలను దోపిడీ చేశారన్న జీవీ దొంగ రుణాలతో వాటిని దివాళ తీయించారన్నారు. నూతన కమిటీ సభ్యులు రానున్న రోజుల్లో ఎరువుల కొరతను సమర్థంగా ఎదుర్కోవాలి. డీఏపీ, యూరియా విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన సూచించారు. వైకాపా 5ఏళ్ల పాలనలో ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వలేదన్న ఆయన కూటమి వచ్చిన తొలి ఏడాదే మెగా డీఎస్సీతో 16వేలమంది టీచర్లను నియమిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ బడు ల్లో చదివే వారిని కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దేలా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ఏడాదిలో 9.34లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని, వాటిద్వారా 9లక్షలమందికి ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. ఇటీవల వినకొండలో నిర్వహించిన జాబ్ మేళాలో 500 మందికి ఉద్యోగాలు వచ్చాయని, ఆరు నెలల్లో ఇంకో 500మందికి ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు నాయుకులు, అధికారులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3,600 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

● వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగ రన్



విజయవాడ (చైతన్యరథం): వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో దేశంలో తొమ్మిది ప్రధాన నగరాల్లో 3,600 అడుగుల జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అందులో భాగంగా సోమవారం మొదటిసారిగా విజయవాడలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ లాంగెస్ట్ నేషనల్ ఫ్లాగ్ ప్రెసెంటేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, విజయవాడ వెస్ట్ ఏసీపీ దుర్గారావు, ట్రాఫిక్ ఏసీపీ రామచంద్రరావు పాల్గొన్నారు. నేషనల్ ఫ్లాగ్ కార్యక్రమం మొట్టమొదటిగా విజయవాడలో నిర్వహించడం హర్షణీయమని వ్యక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎరుకుల రామకృష్ణ, మాజీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్లు వంకదేవర వాసుదేవరావు, వేముల హజరతయ్య గుప్తా, డిస్ట్రిక్టు గవర్నర్లు తూనుగుంట్ల శ్రీధర్, అన్నం సాయి సునీత, మారం రోజా, కె.ఎల్ వి.సతీష్, మామిడి శ్రీనివాస్, అయ్యప్ప, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సహకారంతో 22వ తేది మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఉదయం 09.00 గం.ల నుండి 5.00 గం.ల వరకు బ్రాడీపేట 3వ లైన్ మాస్టర్ మైండ్స్ క్యాంపస్ లో మెగా జాబ్ మేళా నిర్వహించబోతున్నామని, ఈ జాబ్ మేళాకు సుమారు 24 కంపెనీలు రాబోతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

## గత పాలకులు రైతుల్ని ఇబ్బందిపెట్టి... ప్రశాంతమైన పల్లెల్లో ఫ్యాక్షన్ రాజకీయాలు చేశారు : ప్రత్తిపాటి

● తమ ఉత్పత్తుల్ని అమ్ముకోనివ్వకుండా రైతుల్ని వేధించినవారు..ఇప్పుడు వారి గురించి మాట్లాడటం సిగ్గుచేటు

● వైసీపీ అరాచకపాలనకు విసుగుచెందే ప్రజలు భారీమెజారిటీతో కూటమిపార్టీల్ని గెలిపించారు



చిలకలూరిపేట (చైతన్యరథం): రైతులు తమ ఉత్పత్తులు అమ్ముకోనివ్వకుండా చేసిన వారు.. ఇప్పుడు రైతుక్షేమం గురించి మాట్లాడటం సిగ్గుచేటని, గతపాలకులు చేసిన అరాచకాలు, విధ్వంసం, దుర్మార్గపాలనకు విసిగిపోయే ప్రజలు గతఎన్నికల్లో వారికి సరైన బుద్ధిచెప్పారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దాదాపు 60 నియోజకవర్గాల్లో ఎన్నడూ రానంత మెజారిటీ గత ఎన్నికల్లో కూటమిపార్టీలకు రావడానికి కారణం గత ప్రభుత్వ తప్పుడు విధానాలేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా నాదెండ్ల మండలం మల్లాయపాలెం, బుక్కాపురం, ఎండుగుంపాలెం గ్రామాల్లో జోరువానలోనూ ప్రత్తిపాటి ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ప్రజల గడపతట్టి.. వారితో మాట్లాడుతూ, వారి ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.

వైసీపీపాలనపై విసుగు చెందే ప్రజలు కూటమిపార్టీలను గెలిపించారు

నియోజకవర్గంలో సుబాబుల్ రైతుల్ని గతపాలకులు ఎన్నో ఇబ్బందులు పెట్టారన్న ప్రత్తిపాటి, ప్రశాంతమైన గ్రామాల్లో ఫ్యాక్షన్ రాజకీయాలు చేశారన్నారు. రైతుల కష్టాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, అసెంబ్లీలో పొగాకు, మిర్చి రైతుల సమస్యలపై మాట్లాడానని ప్రత్తిపాటి చెప్పారు. వైసీపీ పాలనపై తీవ్ర విసుగు చెందే, స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలు ఎన్నడూ లేనంత మెజారిటీతో కూటమిపార్టీల అభ్యర్థుల్ని గెలిపించారన్నారు. ఎండుగుంపాలెం గ్రామంలో నెలకు పింఛన్లకే రూ.14లక్షలు ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. రూ.17లక్షలవరకు తల్లికి వందనం సాయం అందించారన్నారు. త్వరలోనే మరెన్నో పథకాలు అమలుచేయడానికి ముఖ్యమంత్రి, యంత్రాంగం తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు సాగునీటి సంఘాల ఛైర్మన్ గా ఎన్నికైన రామారావుని గ్రామస్తుల సమక్షంలో ప్రత్తిపాటి అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, నల్లమోతు హరిబాబు, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, గట్టినేని సుమంత్, సింగయ్య, జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల చిరకాల స్వప్నం ఎంపీ కేశినేని శివనాథ్ కృషితో సాకారం

●ముక్త్యాల ఎత్తిపోతల పథకానికి రూ.489.28 కోట్ల నిధులు మంజూరు

●ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

●సీఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కృషి ఫలితంగా రైతుల చిరకాల స్వప్నం సాకారం కానుంది. ఎన్నికల సమయంలో సాగు,తాగు నీటి సమస్య పరిష్కారానికి ఇచ్చిన హామీ లో భాగంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ లను సమన్వయం చేసుకుంటూ ఎంపీ కేశినేని శివనాథ్ నిరంతర ప్రయత్నం వల్ల జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలోని అన్నదాతల సాగునీటి కష్టాలకు ఎట్టకేలకు మోక్షం లభించనుంది. ముక్త్యాల ఎత్తిపోతల పథకం ఆయకట్టు పరిధిలో 38,627 ఎకరాల వ్యవసాయ భూమి వుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పంటల సాగుకి అవసరమైన సాగునీరు అందుబాటులో లేక రైతులు దీర్ఘకాలికంగా కన్నీటి కష్టాలను చవిచూస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు స్థలాన్ని ముక్త్యాల నుంచి వేదాద్రికి మార్చి హడావుడిగా శంకుస్థాపన చేసి చేతులు దులుపుకుని రైతులను నట్టేట ముంచింది. తాము పడుతున్న సాగునీటి ఇబ్బందులను రైతులు ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఆయన ఎత్తి పోతల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకి తన వంతు కృషి చేస్తానని అప్పట్లో హామీ ఇచ్చారు. ఎంపీగా ఘన విజయం సాధించిన తర్వాత పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులను కలిసి ముక్త్యాల ఎత్తిపోతల పథకం నిర్మాణాకి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎంపీ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ఈ మేరకు రూ.489.28 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలుపుతూ ఈ మేరకు సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.

## మద్యం 'జగన్' మోహనుడు



గుంటూరు (చైతన్యరథం): దశలవారీ మద్య నిషేధం అని చెప్పి, కమీషన్ల కక్కుర్తి కోసం కల్తీ మద్యాన్ని ఏరులై పారించి... 30 వేల మందికి పైగా ప్రాణాలు తీసిన నీచుడు జగన్‌రెడ్డి అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణంతో జగన్‌రెడ్డి పాపాల చిట్టా బట్టబయలైందని, పుట్టలోని పాములు ఒక్కొక్కటిగా బయటపడినట్లు– మద్యం కుంభకోణంలో పాత్రధారులూ సూత్రధారుల ముసుగులిప్పుడు వరసగా తొలుగుతున్నాయని మోహనకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తాడేపల్లి ప్యాలెస్‌లో జరిగిన లిక్కర్ స్కామ్ దేశ చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణమన్నారు. ఢిల్లీ స్కామ్ కన్నా ఇది పదిరెట్లు పెద్దదని, అయిదేళ్లపాటు వాగులు, వంకలు, గుట్టలు ఇలా అన్నీ దోచుకున్న వారి పాపాలన్ని నేడు పండుతున్నాయని అన్నారు. 2019లో నాటి సీఎం జగన్ మద్యం నిషేదం చేసిన తరువాతే ఎన్నికలకు వెళతానని చెప్పిన పెద్ద మనిషి అక్రమ మద్యాన్ని రాష్ట్రంలో ఏరులై పారించారన్నారు. చీప్ లిక్కర్ తాగి సుమారు 30వేల మంది అభాగ్యులు మృతి చెందారన్నారు. లక్షలాది మంది కిడ్నీలు, లివర్లు చెడిపోయి తీవ్ర అనారోగ్యం పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీనవర్గాలు తమ రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన సొమ్మును దోచేసారని, అక్రమ మద్యంతో పేదల రక్తమాంసాలను కొల్లగొట్టేశారని, మందుబాబుల జేబులకు చిల్లు పెట్టి లక్షలాది కోట్లు జేబులు నింపుకుని, మందుబాబుల ఒల్లు గుల్లచేశారంటూ దుమ్మెత్తిపోశారు. లిక్కర్ స్కామ్‌లో ప్రధాన సూత్రధారుడు మద్యం మోహనుడు జగన్‌ను కూడా అరెస్టు చేయాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్

ఒంగోలు, (చైతన్యరథం): నగరంలోని మంగమూరు రోడ్డు జంక్షన్‌లో11 కోట్లతో నిర్మించనున్న వివిధ విద్యుత్ పనులకు భూమిపూజ, ఒంగోలు నగరంలోని భాగ్యనగర్‌లో 4.50 కోట్లతో నూతనంగా నిర్మించనున్న సబ్ స్టేషన్‌కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ భూమి పూజ చేశారు. ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, ఎమ్మెల్యే బిన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. శంకుస్థాపన అనంతరం మీడియాతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాతో ఒంగోలు నగర పరిధిలో ఇకపై అర్ధాంతరంగా పవర్ ట్రిప్ కావడం, లోవోల్టేజ్ కారణంగా ప్రజలు నష్టపోయే పరిస్థితులు తలెత్తవన్నారు. దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ పూర్తయితే సమీపంలో ఉన్న ప్రాంతాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని చెప్పారు. నగరపరిధిలోని గ్రామాలకు నిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని, ఇది ప్రజలకు రైతులకు ఎంతగానో ఉపయోగమని పేర్కొన్నారు. అలాగే కేవలం రైతులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ అన్సారీయా, ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, కట్టా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలు నగరంలోని 46, 36వ డివిజన్లలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రిగొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్‌తో కలిసి పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



భాగ్యనగర్‌లో సబ్‌స్టేషన్‌కు భూమి పూజ చేస్తున్న మంత్రి గొట్టిపాటి



దర్శిలో ఇంటింటికీ ప్రచారంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

# ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు

## 51మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ఉదయం నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 51 మందికీ మంజూరు అయినరూ. సుమారు 30 లక్షల నలభైవేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునన్నారు. వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందచేస్తున్నామన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 337 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 3,40,04,758-00 లు (అక్షరాల మూడు కోట్ల నలబై లక్షల నాలుగు వేల ఏడు వందల యాభై ఎనిమిది రూపాయలు) అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు..




# ఊరూరా సుపరిపాలనలో తొలిఅడుగు

## ఇంటింటికీ టీడీపీలో పాల్గొన్న కావలి, కోవూరు, ఉదయగిరి, కనిగిరి, గిద్దలూరు ఎమ్మెల్యేలు

కోవూరు, (చైతన్యరథం): సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని పెనుబల్లి, మినగల్లు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

### కావలిలో..

కావలి, (చైతన్యరథం): అల్లూరు మండలం నార్త్ మోపూరు గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

### గిద్దలూరులో...

గిద్దలూరు మండలంలోని ఆదిమూర్తిపల్లె, ఉయ్యాలవాడ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.

### ఉదయగిరిలో...

వరికుంటపాడు, (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేస్తూ,మహిళాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం వరికుంటపాడు మండలం లోని కాంచెరువు, తూర్పు బోయమడగల, గ్రామాలలో ఎమ్మెల్యేశ్రీ కాకర్ల సురేష్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో, స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

### కనిగిరిలో...

కనిగిరి మండలం దిరిశవంచ పంచాయతీ కమ్మవారిపల్లెలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వ పథకాల అమలు గురించి వివరించారు. ప్రజల సమస్యలు కూడా తెలుసుకున్నారు.



కనిగిరిలో ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



గిద్దలూరులో ఇంటింటికీ ప్రచారంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



కోవూరులో ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



ఇంటింటికీ ప్రచారంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



కావలిలో ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# మడకశిరలో కోలాహలంగా ఇంటింటికీ టీడీపీ





మడకశిర, (చైతన్యరథ): గుడిబండ మండల కేంద్రంలో "సుపరిపాలన - తొలిఅడుగు" ప్రచారం హోరెత్తింది. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర బీసీ సంక్షేమం, జౌళిశాఖల మంత్రి ఎస్ సవిత, స్థానిక ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు గురించి మంత్రులు జోరుగా ప్రచారం చేశారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి మంచిచెడులు కనుక్కుని, వారికి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని వెనువెంటనే పరిష్కరిస్తూ మంత్రులు, ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించారు. సుపరిపాలన - తొలిఅడుగు కార్యక్రమానికి వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలపై నియోజకవర్గ ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. భారీ గజమాలలతో మంత్రులు, ఎమ్మెల్యేకు స్వాగతం పలికి తమ అభిమానాన్ని నిరూపించుకున్నారు. గుడిబండ మడలం మహిళలు మంత్రులకు మంగళహారతి పట్టి, కుంకుమ పెట్టి తమ ఆడపడుచులకు పలికిన విధంగా ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గుడిబండ మండలంలో ఏదైనా జాతర జరుగుతోందా? అనే అనుమానం వచ్చేలా కార్యక్రమం అత్యంత కోలాహలంగా జరిగింది. సుపరిపాలన - తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేతో పాటు పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ కన్వీనర్లు, కో క్లస్టర్ కన్వీనర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు. మడకశిర పట్టణంలోని అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యేతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ అన్నం తింటున్న ప్రజలతో కాసేపు సరదాగా ముచ్చటించారు. భోజనం క్వాలిటీ, క్వాంటిటీ గురించి అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ వల్ల తమకు జరుగుతున్న మంచిని ప్రజలు వివరించగా హోంమంత్రి సంతోషం, సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించిన ఉద్దేశం, పేదవారికి అన్నం పెట్టాలన్న వారి సంకల్పాన్ని హోంమంత్రి అక్కడి ప్రజలకు వివరించారు. అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆప్యాయంగా పలకరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆదేశించారు.

### గార్మెంట్ ఫ్యాక్టరీ సందర్శన....

ఎమ్మెల్యే ఏర్పాటు చేయించిన గార్మెంట్స్ ఫ్యాక్టరీని హోంమంత్రి అనిత సందర్శించారు. అక్కడ తయారవుతున్న వస్త్రాలను పరిశీలించారు. దుస్తులు తయారవుతున్న విధానాన్ని అధ్యయనం చేశారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది, మహిళలతో హోంమంత్రి కాసేపు సరదాగా ముచ్చటించారు.

### అంబేద్కర్, వాల్మీకి విగ్రహాలకు నివాళులు

భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, వాల్మీకి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక మహిళలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళులు అర్పించారు.



పుట్టపర్తి: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఓడి చెరువు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు

# రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామానికి ఎమ్మెల్యే పరిటాల సునీత రాగా గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో 20లక్షల ఎన్ఆర్ఈజీఎస్, మండల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తల్లికి వందనం, గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు వంటి పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. తమకు పథకాలన్నీ అందుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. కొన్ని చోట్ల ముగ్గురు పిల్లలు ఉన్నా తమకు పథకాలు అందాయన్నారు. అలాగే గ్రామంలో కొన్ని సమస్యలను కూడా ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మన్నీల గ్రామంలో సంక్షేమ పథకాలు ఎంత మందికి అందాయన్నది వివరించారు. 6.39లక్షలతో మూడు గోకులం షెడ్స్, 8మందికి 9లక్షల సబ్సిడీతో స్ప్రింకర్లు, డ్రిప్పు అందజేసినట్టు చెప్పారు. ఐకేపీ ద్వారా డ్వాక్రా మహిళా సంఘాలకు 39లక్షల మేర రుణాలు ఇచ్చినట్టు చెప్పారు. అనంతపురం రూరల్ మండలంలో రికార్డు స్థాయిలో 13కోట్లతో రోడ్లు నిర్మించినట్టు చెప్పారు. 17,504 మందికి సంవత్సరానికి 94.22 కోట్ల రూపాయల మేర పింఛన్లు అందించామన్నారు. 64 మందికి 64 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధికి అందించామన్నారు. 49.57 కోట్లతో 33,361 గృహాలకు కొళాయి కనెక్షన్లు అందజేసినట్టు చెప్పారు. 18,934 మందికి తల్లికి వందనం కింద 24.61 కోట్ల రూపాయలు అందజేసినట్టు వివరించారు. గత ఐదేళ్లకి ఇప్పటికీ తేడా గమనించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. కేవలం అభివృద్ధి, సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకూరావాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్టు చెప్పారు.



### పెద్దముడియంలో...

పెద్దముడియం, (చైతన్యరథం): మండలం పెద్దపసువుల గ్రామంలో చసుపరిపాలనలోబితొలిఅడుగులికార్యక్రమంలో పాల్గొన్న జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చభూపేష్బిసుబ్బరామిరెడ్డి గారు. ముందుగా గ్రామంలోని శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి గారు మాట్లాడుతూ వెళ్లిన ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం, చఉచితగ్యాస్ సిలిండర్ల సబ్సిడీ పడిందని ప్రతి మహిళా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. చఅభివృద్ధిబిసంక్షేమం రెండు కళ్ళలాగ ముఖ్యమంత్రివర్యులు చచంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమోడియం మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

కదిరి, (చైతన్యరథం): పట్టణం ఎమ్మెల్యే కార్యాలయంలో గాండ్లపెంట మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కటారుపల్లి పంచాయతీ సాదులవాండ్లపల్లి పంచాయతీ కి చెందిన 10 వైసీపీ కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గోపన్న,నాగరాజు, బి. శంకర్ నాయక్, పి. సూర్య నారాయణ, బి. చలపతి నాయుడు, శ్రీరాములు, ఎం. బయప్ప,శైలజ కుమారి, కె. చలపతి తదితరులను టీడీపి కండువాలు కప్పి పార్టీలోకి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆహ్వానించిన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సి. కొండయ్య,వెంకట రమణ రెడ్డి, ఎంపీపీ సోముశేఖర్ రెడ్డి,కేశవ్ రెడ్డి,దాసి రెడ్డి,గోపాల్ నాయక్, గోపాల్, శీన నాయక్, మహబూబ్ బాషా పాల్గొన్నారు



# కమ్యూనిస్టు కురువృద్ధుడు కన్నుమూత



కమ్యూనిస్టు కురువృద్ధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ (101) కన్నుమూశారు. గత నెల 23న గుండెపోటుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు ఆయన ఆరోగ్య పరిస్థితి మరింతగా క్షీణించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. 2006 నుంచి 2011 వరకు ఆయన కేరళకు సీఎంగా పనిచేసిన విషయం తెలిసిందే. అవిభక్త వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎంను స్థాపించిన వ్యక్తుల్లో అచ్యుతానందన్ కూడా ఒకరు. 1923 అక్టోబరు 20న కేరళలో వెనకబడిన ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన అచ్యుతానందన్, లెనిన్, స్టాలిన్, మావోల జీవితాలతో పాటు ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో అనేక కీలకఘట్టాలను చూసిన అత్యంత అరుదైన నేత.

**కార్మిక ఉద్యమాల్లోంచి.. ప్రజా నేతగా..**

బాల్యంలో పేదరికం కారణంగా ప్రాథమిక స్థాయిలోనే చదువు ఆపేసి... దర్జీ దుకాణంలో, కొబ్బరి పీచు ఫ్యాక్టరీల్లో పనిచేస్తూ జీవనం సాగించారు. ఈ నేపథ్యంలో ఆయన కార్మిక ఉద్యమంలో అడుగుపెట్టారు. 1940లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యారు. స్వాతంత్ర్యానికి ముందున్న ట్రావెన్‌కోర్ సంస్థానంలో భూస్వాములపై పోరాటంలో భాగంగా జైలుకెళ్లటంతో ఆరంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం అంచెలంచెలుగా ప్రజా నేతగా ముఖ్యమంత్రి స్థాయికి చేరింది. 1964లో సీపీఐ జాతీయ కౌన్సిల్‌ను వదిలేసి.. సీపీఎం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. 1967 నుంచి 2016 దాకా కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఒకసారి (2006-2011) ముఖ్యమంత్రిగా, మూడుసార్లు విపక్షనేతగా వ్యవహరించారు.

**అవినీతి వ్యతిరేక పోరాటయోధుడు**

అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో ఎన్నడూ వెనకంజ వేయని అచ్యుతానందన్... రాష్ట్రంలో భూ ఆక్రమణదారులపైనా ముఖ్యమంత్రిగా ఉక్కుపాదం మోపారు. ఈ చర్యలతో అనేకమంది వ్యతిరేకమైనా ఆయన వెనకడుగేయలేదు. ప్రజలు, పార్టీ మధ్య అంతరం వచ్చినప్పుడు మార్క్సిస్టు పార్టీ క్రమశిక్షణనూ పక్కనబెట్టి ప్రజల పక్షాన నిలబడటానికే పెద్దపీట వేశారు. ఈ క్రమంలో అవమానాలు ఎదురైనా తన నిజాయితీబాటను, నిరాడంబరతను ఏనాడూ వీడలేదు.

**నిరంతర అధ్యయనశీలి..**

పుట్టింది 1923లో అయినా, ఆధునిక అవసరాలను కూడా అర్థం చేసుకున్న నిత్య అధ్యయనశీలి. పాతతరంలో భూమి కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమైనట్లుగా సాంకేతిక ప్రపంచంలో సాఫ్ట్వేర్ ల రూపంలో కొన్ని కంపెనీల గుత్తాధిపత్యం సాగుతోందని గుర్తించారు. అందరికీ అందుబాటులో ఉండే ఓపెన్ సోర్స్ సాఫ్ట్వేర్ కోసం ఉద్యమించారు. 2016లో తన 93వ ఏట కూడా కమ్యూనిస్టులకు వీఎస్ విజయ వీచికగా నిలిచారు.

## ఆసుపత్రిలో స్టాలిన్

*ఆందోళనలో అభిమానులు - ఇబ్బందేమీ లేదన్న వైద్యులు*

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సోమవారం ఉదయం స్వల్ప అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారు. ఆయన రోజువారీలో భాగంగా ఉదయపు నడకలో ఉండగా.. కళ్ళు తిరిగినట్లు అనిపించింది. దీంతో వైద్య పరీక్షల నిమిత్తం చెన్నై అపోలో ఆస్పత్రిలో చేరారు. దీంతో డీఎంకే పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఆస్పత్రి వర్గాలు మాత్రం స్టాలిన్‌కు ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందిలేదని పేర్కొన్నారు. దీనిపై అపోలో మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ బీజీ స్పందిస్తూ "ఆయన లక్షణాలను పరిశీలించాము. అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాము" అని ప్రకటన జారీ చేశారు. స్టాలిన్ ఆస్పత్రిలో చేరే సమయంలో ఆయన వెంట కుమారుడు ఉదయనిధి కూడా ఉన్నారు.

# జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం

*208 మంది ఎంపీల సంతకాలతో స్పీకర్ చేతికి నోటీసులు*



ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను విధుల నుంచి తొలగించాలని కోరుతూ పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీలు అభిశంసన తీర్మానాన్ని ఇచ్చారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఈమేరకు 145 మంది ఎంపీలు తమ పిటిషన్ సమర్పించారు. అదే విధంగా రాజ్యసభలోనూ 63 మంది ప్రతిపక్ష ఎంపీలు నోటీసులు సమర్పించారు. కాంగ్రెస్, టీడీపీ, జేడీయూ, జేడీఎస్. జనసేన, ఏజీపీ, ఎల్‌ఎస్పీ, ఎన్సీ, సీపీఎం మొదలైన పార్టీల ఎంపీలు ఈ మెమోరాండంపై సంతకాలు చేశారు. ఎంపీలు అనురాగ్ సింగ్ ఠాకూర్, రవిశంకర్ ప్రసాద్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాజీవ్ ప్రతాప్ రూడీ, పీపీ చౌదరి, సుప్రియా సులే. కేసీ వేణుగోపాల్, తదితరులు జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన తీర్మానానికి మద్దతు తెలిపినట్లు సమాచారం. సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే ఈ తీర్మానాన్ని తెస్తామని గతంలోనే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. దానికి అనుగుణంగానే ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. న్యాయ వ్యవస్థలో అవినీతి అనేది అతి సున్నితమైన, తీవ్రమైన అంశమని అన్నారు. న్యాయ వ్యవస్థలో అవినీతి ఉంటే అది ప్రతి ఒక్కరికీ ఆందోళన కలిగించే అంశమే కావడంతో జస్టిస్ వర్మను తొలగించే విషయంలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో ఉన్నాయని పేర్కొన్నారు. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలను ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. దీంతో రాజీనామా చేయాల్సిందిగా జస్టిస్ వర్మకు సీజే సూచించారు. దీంతో ఆయనను న్యాయమూర్తి పదవి నుంచి తొలగించేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. అయితే న్యాయమూర్తుల కమిటీ ఇచ్చిన నివేదికను చెల్లనిదిగా పరిగణించాలని కోరుతూ జస్టిస్ వర్మ ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# వర్షాకాల సమావేశాల్లో కీలకబిల్లులు

*ఇప్పటికే ఒక బిల్లు ఆమోదం*



పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. విపక్షాలు ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు పట్టుబట్టడంతో తొలిరోజే లోక్‌సభలో వాయిదాల పర్వం కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభలో 'ది బిల్స్ అఫ్ ల్యాడింగ్ బిల్లు'పై చర్చ జరిగి ఆమోదం పొందగా, లోక్‌సభలో ఇప్పటి వరకు మూడు సార్లు సభ వాయిదా పడింది. జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు మొత్తంగా 21 రోజుల పాటు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు కొనసాగనున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాల్లో మొత్తంగా 15 బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాల సమాచారం.

**బిల్లుల వివరాలు**

ది బిల్స్ ఆఫ్ ల్యాడింగ్ బిల్లు 3024 తొలిరోజే రాజ్యసభలో ఈ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించారు.

గోవా రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్వ్యవస్థీకరణ బిల్లు -2024

మర్చంట్ షిప్పింగ్ బిల్లు - 2024

ఇండియన్ పోర్ట్స్ బిల్లు - 2025

ఆదాయపు పన్ను బిల్లు - 2025

మణిపూర్ వస్తు, సేవల పన్ను (సవరణ) బిల్లు 2025 (ఆర్డినెన్స్ స్థానంలో)

జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు - 2025

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (సవరణ) బిల్లు - 2025

పన్ను చట్టాలు (సవరణ) బిల్లు 2025

భూ వారసత్వ ప్రదేశాలు, భౌగోళిక అవశేషాలు (సంరక్షణ, నిర్వహణ) బిల్లు- 3025

గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు - 2025

జాతీయ క్రీడా పాలనా బిల్లు 2025

జాతీయ డోపింగ్ నిరోధక సవరణ బిల్లు - 2025

# మమ్మల్ని రాజకీయాల్లో లాగొద్దు

*ఈడీపై సుప్రీం కోర్టు మండిపాటు*



కర్ణాటకలోని రూ. వందల కోట్ల విలువైన మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కుంభకోణానికి సంబంధించి.. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్‌కు సోమవారం సుప్రీం కోర్టులో చుక్కెదురయింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సతీమణి బీఎం పార్వతికి సమన్లు జారీ చేయడాన్ని క్వాష్ చేస్తూ హైకోర్టు తీసుకొన్న నిర్ణయాన్ని ఈడీ సుప్రీంలో సవాలు చేసింది. దీనిని తాజాగా అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బీఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు వేసింది. రాజకీయ యుద్ధాలు కోర్టు బయట చేసుకోవాలని పేర్కొంది. అలాంటి పోరాటాలకు ఈడీని ఎందుకు వాడుతున్నారని ప్రశ్నించింది. "దురదృష్టవశాత్తు నాకు మహారాష్ట్రలో అనుభవం ఉంది. మేము మాట్లాడేటట్లు ఒత్తిడి చేయొద్దు. ఒకవేళ అలాచేస్తే.. మేము ఈడీ గురించి కఠిన విషయాలు చెప్పాల్సి ఉంటుంది. ఎన్నికల్లో రాజకీయ యుద్ధాలు చేసుకోనివ్వండి. మిమ్మల్ని ఎందుకు వాడుతున్నారు..!" అని ప్రశ్నించింది. ఈ సందర్భంగా అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు స్పందిస్తూ తాము పిటిషన్ ను ఉపసంహరించుకొంటామని పేర్కొన్నారు. ఆ తర్వాత కోర్టు పిటిషన్‌ను తిరస్కరించింది. హైకోర్టు సింగిల్ బెంచ్ జడ్జి తీసుకొన్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని పేర్కొంది. మైసూరులోని కెసరె గ్రామంలో సిద్ధరామయ్య సతీమణికి మూడు ఎకరాల భూమి ఉండేది. దానిని ఆమె సోదరుడు ఆమెకు కానుకగా ఇచ్చారు. అయితే అభివృద్ధి పనుల్లో భాగంగా 'ముడా' దానిని స్వాధీనం చేసుకుంది. పరిహారంగా 2021లో విజయనగర ప్రాంతంలో 38,283 చదరపు అడుగుల ప్లాట్లను కేటాయించింది. కెసరెలోని భూమితో పోలిస్తే.. విజయనగరలో భూమి మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉంది. అదే విమర్శలకు కారణమైంది. ఆ తర్వాత ఆమె ఆ భూమిని సరెండర్ చేశారు. ఈ క్రమంలో పార్వతికి ఈడీ జారీ చేసిన సమన్లను హైకోర్టు సింగిల్ బెంచ్ జడ్జి ఎం.నాగప్రసన్న క్వాష్ చేశారు. తాజాగా దీనిపైనే ఈడీ సుప్రీంలో అప్పీల్ చేసింది.

# గ్రీన్‌కార్డులకు రెడ్ సిగ్నల్!

## - కార్పొరేట్ రంగంపై తీవ్ర ప్రభావం




అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలనా విధానాలు.. కార్పొరేట్ లీడర్ల పుట్టి ముంచేలా ఉంది. వీసాలు, గ్రీన్‌కార్డుల జారీలో జాప్యం.. ఆ దేశ కార్పొరేట్ రంగంపై దుష్ప్రభావం మొదలైంది. వివిధ రంగాల్లోని కార్పొరేట్ లీడర్లు, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల వర్క్ పర్మిట్లు ముగియడం.. వాటి పునరుద్ధరణ జరగకపోవడంతో వారు పదవులనుంచి వైదొలగాల్సి వస్తోంది. ముఖ్యంగా శాశ్వత నివాసం కల్పించే గ్రీన్‌కార్డుల జారీలో జాప్యంవల్ల.. సక్రమమార్గంలో దేశంలోకి వచ్చి ఏళ్ల తరబడి కంపెనీల్లో పని చేస్తున్నవారు కూడా వెనక్కివెళ్లేలా చేస్తోంది. అమెరికాలోనే అతిపెద్దదైన మెట్రోపాలిటన్ ర్యాపిడ్ ట్రాన్సిట్ అథారిటీ (మార్టా) సీఈవో కొల్లిన్ గ్రీన్‌వుడ్ జులై 17న పదవి నుంచి వైదొలిగారు. ఆయనకు వర్క్ పర్మిట్ కాలవ్యవధి ముగిసిపోవడం.. గ్రీన్‌కార్డు జారీలో జాప్యంతో ఆయన తన పదవిలో కొనసాగడం అసాధ్యమైంది. దీంతో ముందస్తు రిటైర్‌మెంట్‌నే ఎంచుకొన్నారు. ఆయన స్వస్థలం కెనడా. తమ సీఈవోకు గ్రీన్‌కార్డు త్వరలోనే వస్తుందని మార్టా చెప్పినా.. పదవి వీడేందుకే గ్రీన్‌వుడ్ నిర్ణయించుకున్నారు. వాస్తవానికి గ్రీన్‌వుడ్ మార్టా సీఈవోగా 2022 జనవరిలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన వచ్చిన తర్వాత కంపెనీ ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడింది. ఆయన ఎంప్లాయిమెంట్ ఆథరైజ్డ్ డాక్యుమెంట్ జూన్ 18నే ముగిసిపోయింది. అయినా కానీ, ఆయన గ్రీన్‌కార్డు వచ్చేవరకు కెనడా వీసాపై అమెరికాలో కొనసాగుతారని మార్టా పేర్కొంది. అమెరికా రవాణారంగంలో పలువురు హైప్రొఫైల్ అధికారులు రాజీనామాల పరంపరలో గ్రీన్‌వుడ్‌ది కూడా ఒకటి. వీరిలో చాలామంది ఆపరేషనల్ సవాళ్లు, ఇమిగ్రేషన్ టైమ్‌లైన్ వంటి కారణాలతో ఉద్యోగాలను వదిలేశారు.

***భారతీయులకు గ్రీన్‌కార్డుల్లో భారీ జాప్యం..***

అమెరికాలో గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకొన్న భారతీయులు.. ప్రాసెసింగ్‌లో తీవ్ర జాప్యాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఇమిగ్రేషన్ బ్యాక్‌లాగ్‌లో 1.13 కోట్ల దరఖాస్తులున్నాయి. ఈ స్థాయిలో పెండింగులో ఉండటం ఓ రికార్డ్. ఇక ఈ ఏడాది రెండో త్రైమాసికంలో మరో 16 లక్షల కొత్త దరఖాస్తులు వచ్చి చేరనున్నాయి. ఇటీవల యూఎస్ సిఐఎస్ ప్రచురించిన డేటాషీట్‌లో ఈ వివరాలున్నాయి. ఇక రెండో త్రైమాసికంలో ప్రాసెస్ చేసిన దరఖాస్తుల సంఖ్య కూడా తగ్గింది. గతేడాది 3.3 మిలియన్లు చేయగా.. ఈసారి 2.7 మిలియన్లకే పరిమితమైంది. ఇక గ్రీన్‌కార్డు దరఖాస్తుదారులు వాడే ఫారమ్ ఐ-90 సగటు వెయిటింగ్ టైమ్ 0.8 నెలలనుంచి 8 నెలలకు చేరింది. ఫారమ్ ఐ-765ల్లో దాదాపు 2 మిలియన్ల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి.

# ఇల్లు కావాలా బాబూ!

## ఫ్రాన్స్‌లో ఒక్క యూరోకే సొంతిల్లు స్కీమ్




ప్రజల సొంతింటి కల సాకారానికి ఫ్రాన్స్ సూపర్ ఆఫర్‌ను జనంముందుకు తెచ్చింది. ఆ దేశంలోని అంబర్ట్ అనే పట్టణంలో కేవలం ఒక్క యూరో (రూ.100) చెల్లించి.. ఇల్లు కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించింది. ఫ్రాన్స్‌లోని పుయ్-డి-డోమ్ ప్రాంతంలోవున్న ప్రశాంతమైన పట్టణం అంబర్ట్‌లో రోజురోజుకూ తగ్గుతున్న జనాభా పునరుద్ధరణకు ఈ వినూత్న ప్రయత్నం చేస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. మెరుగైన మౌలిక సదుపాయాల కోసం ప్రజలు నగరాలవైపు తరలివెళ్లడంతో 19వ శతాబ్దం నుంచి ఈ ప్రాంతంలో జనాభా తగ్గుతూ వస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఈ పట్టణంలో 6,500 మంది నివసిస్తున్నారు. జనాభాను మరింత పెంచడానికి అక్కడి అధికారులు ఐదేళ్ల ప్రణాళికను రూపొందించారు. ఇందులో భాగంగానే ప్రజలకు రూ.100కే ఇల్లు కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తున్నారు. జనాభా పునరుద్ధరణ, స్థానిక పాఠశాలలు, వ్యాపారాలవంటివాటిని అభివృద్ధి చేయడం వంటి లక్ష్యాలతో ఈ ఆలోచన చేసినట్టు తెలుస్తోంది. అయితే ఇళ్ల కొనుగోలుకు కేవలం వంద రూపాయలు మాత్రమే అవుతున్నప్పటికీ.. శతాబ్దాలనాటి అక్కడి భవనాలను పునరుద్ధరించడానికి దాదాపు రూ.20నుంచి రూ.50 లక్షలు ఖర్చయ్యే అవకాశం ఉన్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంటిని కొనుగోలు చేసే సమయంలోనే కొనుగోలుదారులు ఆ ఇంటి పునరుద్ధరణకు కట్టుబడి ఉంటామని తెలియజేస్తూ.. హామీ ఇవ్వాల్సి ఉంటుంది. ఫ్రాన్స్ ప్రజలతోపాటు, విదేశీయులు కూడా అంబర్ట్‌లో ఇళ్లను కొనుగోలు చేయవచ్చు. భవనాల పునరుద్ధరణకు డబ్బు కావాలనుకుంటే అక్కడి ప్రభుత్వం తక్కువ వడ్డీకి రుణాలు, పునరుద్ధరణ గ్రాంట్లువంటి రూపంలో ఆర్థిక సహాయం అందిస్తుంది. అయితే ఇంటిని కొన్నాక కనీసం మూడేళ్లపాటు అక్కడే నివసించాల్సి ఉంటుంది. ఫ్రెంచ్ భాష తెలిసి ఉండడం తప్పనిసరి కానప్పటికీ అక్కడి స్థానికులు, వ్యాపారులతో కమ్యూనికేట్ చేయగలిగితే బాగుంటుందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇల్లు కొనుగోలుకు ఆసక్తిగల వ్యక్తులు ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్న అంబర్ట్ టౌన్ హాల్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది.

# స్కూలుపై కూలిన విమానం

**ఢాకాలో ప్రమాదం.. 19మంది దుర్మరణం**

పాఠశాల భవనంపై ఆర్మీ శిక్షణ విమానం కుప్పకూలిన ఘటనలో 19మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర దుర్ఘటన ఢాకాలో చోటుచేసుకుంది. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో సోమవారం మైల్‌స్టోన్ పాఠశాలపై ఎయిర్ ఫోర్స్‌కు చెందిన శిక్షణ యుద్ధ విమానం కుప్పకూలింది. ప్రమాద ఘటనలో 19మంది ప్రాణాలు కోల్పోయారు. పైలట్‌తోపాటు 16మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు మృతి చెందినట్టు సమాచారం. మరో 50మంది తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు సమాచారం. పాఠశాలలో విద్యార్థులున్న సమయంలోనే ప్రమాదం జరగడంతో తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్టు స్థానిక మీడియా వెల్లడించింది. విమానం కూలిన వెంటనే పెద్దఎత్తున మంటలు, పొగలు వ్యాపించినట్టు స్థానికులు చెబుతున్నారు. అక్కడి దృశ్యాలను మీడియా ప్రసారం చేసింది. మరోవైపు ఎఫ్-7బీజీఐ ఎయిర్ క్రాఫ్ట్ కూలిపోయినట్టు బంగ్లాదేశ్ ఆర్మీ అధికార ప్రతినిధి ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు.



# గాజాలో మళ్లీ మారణహోమం!

***అన్నార్తులపై కాల్పులు.. 85మంది మృత్యువాత***



గాజాలో కొనసాగుతోన్న మారణహోమంలో మరణాలూ విస్తరిస్తున్నాయి. ఆహారం కోసం ఎదురుచూస్తున్న పాలస్తీనియన్లపై రెండు చోట్ల ఆదివారం భీకర దాడులు చోటుచేసుకున్నాయి. ఈ దాడుల్లో 85మంది మృత్యువాత పడ్డారు. జికిం మీదుగా ఉత్తర గాజాలోకి ప్రవేశించే ఆహార ట్రక్కుల కోసం వేచి ఉన్నవారిపై తీవ్రస్థాయి దాడి జరిగింది. ఒక్కచోటే 79మంది మృతిచెందారు. 150 మందికి పైగా గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. ఇజ్రాయెల్ సైనికులే కాల్పులకు తెగబడ్డారని కొందరు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. ఐక్యరాజ్య సమితికి చెందిన ఓ అధికారి కూడా తాజా దాడులు జరిపింది ఇజ్రాయెల్ బలగాలేనని పేర్కొన్నారు. గాజాలోని షకౌష్ ప్రాంతంలో మానవతా సాయం కోసం వేచి ఉన్నవారిపై ఆదివారం జరిగిన దాడిలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు- సెంట్రల్ గాజాలోని పలు ప్రాంతాలను ఖాళీ చేయాలంటూ స్థానికులకు ఇజ్రాయెల్ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది.

## స్తంభించిన అలస్కా ఎయిర్‌లైన్స్!




అమెరికాకు చెందిన అలాస్కా ఎయిర్ లైన్స్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో వందల విమానాలను ల్యాండ్ చేయాల్సివచ్చింది. ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో తొలిసారి ఐటీ సిస్టమ్స్ ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో పద్ధతి ప్రకారం అలాస్కా, హారిజోన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలను ల్యాండ్ చేసినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. సియాటెల్ కేంద్రంగా ఈ ఎయిర్‌లైన్స్ సాంకేతిక సమస్య ప్రభావం సోమవారం సాయంత్రం వరకు ఉండొచ్చని పేర్కొంది. అంతకుమించి సంస్థ సమాచారం బహిర్గతం చేయలేదు. ఈ ఘటనపై అమెరికా ఎఫ్ఏ తక్షణమే స్పందించలేదు. ఈ ఎయిర్‌లైన్స్ నిర్ణయంతో వివిధ గమ్యస్థానాలకు చేరాల్సిన విమానాలు నిలిచిపోయాయి. అలాస్కా గ్రూప్ 238 బోయింగ్ 737లు, 87 ఎంబ్రార్ 175 విమానాలు నిర్వహిస్తోంది. ఈ అంతరాయానికి సదరు ఎయిర్‌లైన్స్ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. దాదాపు ఏడాదిక్రితం ఇదే విమానయాన సంస్థ కొత్తగా కొనుగోలు చేసిన బోయింగ్ 737 మ్యాక్స్ 9విమానం గాల్లో ఉండగానే డోర్ ఊడిపోయింది. నాడు 171మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది సురక్షితంగా ల్యాండ్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ తర్వాత మొత్తం 737 మ్యాక్స్ విమానాలను పూర్తిగా పక్కనపెట్టి.. తనిఖీలు నిర్వహించింది. గతనెల దీనిపై నివేదిక వెలువడింది. అందులో బోయింగ్ తన సిబ్బందికి తగినంత శిక్షణ ఇవ్వనట్లు తెలిపింది.

## కోల్డ్ ప్లేలో హాట్ సీన్!

***కొలువు పోగొట్టుకున్న కంపెనీ సీఈవో***

అమెరికన్ ఐటీ కంపెనీ 'ఆస్ట్రోనమర్' సీఈవో ఆండీ బైరన్ ప్రముఖ బాండు 'కోల్డ్‌ప్లే' సంగీత కచేరీలో తన సహోద్యోగినితో సన్నిహితంగా ఉన్న వీడియో వైరల్ కావడంతో ఆయన ఉద్యోగం ఊడింది. మసాచుసెట్స్‌లోని ఫాక్స్‌బరో పట్టణ జిలెట్ స్టేడియంలో గత బుధవారం కోల్డ్ ప్లే కచేరీ జరిగింది. ఇందులో కంపెనీ హెచ్ఆర్ విభాగంలోని చీఫ్ పీపుల్ ఆఫీసరు క్రిస్టిన్ కాబోట్‌ను కౌగిలించుకొని కచేరీని ఆస్వాదిస్తున్న ఆండీ కెమెరా కంటపడ్డారు. ఫోకస్ లైటు ఈ జంటమీదకు రాగానే ఇద్దరూ ఉలిక్కిపడి విడిపోయి ముఖాలు దాచుకొన్నారు. వివాహ భాగస్వాములున్న వీరిద్దరూ ప్రముఖులే కావడంతో ప్రేక్షకులు వెంటనే గుర్తించి కేరింతలు కొట్టారు. ఈ వ్యవహారం కంపెనీకి తలవంపులుగా మారింది. దీంతో సీఈవో ఆండీ బైరన్‌ను సస్పెండ్ చేస్తున్నట్టు కంపెనీ 'ఎక్స్' ద్వారా ప్రకటించింది.

# తిరిగి ఐసీసీ ఛాంపియన్స్ లీగ్ టీ 20 టోర్నీ

ఐసీసీ సర్వసభ్య సమావేశం రెండు కీలక నిర్ణయాలు తీసుకుంది. టెస్టు క్రికెట్ విషయంలో కీలక అడుగు ముందుకేసింది. అదే విధంగా దాదాపు 12 ఏళ్ల నుంచి నిర్వహించని ఛాంపియన్స్ లీగ్ టీ 20 టోర్నీ పునఃప్రారంభించాలని కూడా ఐసీసీ నిర్ణయం తీసుకుంది. సింగపూర్ వేదికగా ఐసీసీ చైర్మన్ జైషా అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీసీసీఐ, ఈసీబీ, క్రికెట్ ఆస్ట్రేలియా ప్రతినిధులు పాల్గొన్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నుంచి ఎవరూ హాజరు కాలేదు. 2 టైర్ టెస్టు క్రికెట్‌ను ఎలా అమలుచేయాలి,, దానివల్ల ఎదురయ్యే లాభనష్టాలపై ఇటీవలే ఐసీసీ నూతన సీఈవోగా నియమితులైన సంజోగ్ గుప్తా నేతృత్వంలోని ఎనిమిది మందితో కమిటీ అధ్యయనం చేయనుంది. ప్రస్తుతం ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ లో 9 జట్లు తలపడుతున్నాయి. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్లో తలపడతాయి. అక్కడ విజేతగా నిలిచిన జట్టుకు ప్రైజ్‌మనీతోపాటు 'గద'ను ఐసీసీ బహూకరిస్తుంది. ఇప్పుడు 2 టైర్ విధానాన్ని అమల్లోకి తెస్తే మాత్రం ఆరేసి జట్లు రెండు గ్రూపులుగా విడిపోతాయి. అక్కడి ఫలితాలను బట్టి పై గ్రూప్‌లోకి ప్రమోషన్ లేదా రెండో గ్రూప్‌నకు పడిపోవడం జరుగుతుంది. ఈ విధానంలో పాయింట్ల కేటాయింపు, ఫైనల్స్‌కు చేరటం, తదితర అంశాలపై విధివిధానాలను ఖరారు చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్ ప్రతి నాలుగేళ్లకు రెండు సిరీసుల్లో తలపడుతున్నాయి. ఇప్పుడు కొత్త ఫార్మాట్ వస్తే ఆ సమయం మూడేళ్లకు తగ్గనుంది. అయితే, టెస్టు క్రికెట్లో ఎలాంటి కొత్త నిర్ణయాలైనా 2027-29 సీజన్ నుంచే అమల్లోకి వస్తాయి.

**ఛాంపియన్స్ లీగ్**

చివరిసారిగా పదకొండు సంవత్సరాల కిందట ఛాంపియన్స్ లీగ్ టీ20 టోర్నీ జరిగింది. ఆ తర్వాత ఇప్పటివరకు ఒక్కసారి కూడా దీన్ని నిర్వహించకపోవడం గమనార్హం. ఆయా దేశాల క్రికెట్ బోర్డులు నిర్వహించే లీగ్‌ల్లో తొలిరెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఛాంపియన్స్ లీగ్‌లో తలపడతాయి. 2014లో జరిగిన ఛాంపియన్స్ లీగ్ టీ20 విజేతగా చెన్నై సూపర్ కింగ్స్ నిలిచింది. ఫైనల్లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై చెన్నై విజయం సాధించింది. ఇప్పుడు భారత్ తోపాటు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌లో మెగా లీగ్‌లు ఉన్న సంగతి తెలిసిందే. దీంతో ఛాంపియన్స్ లీగ్ టీ 20 టోర్నీ మరింత ఆసక్తికరంగా మారనుంది. దాదాపు పుష్కరకాలం తర్వాత ఛాంపియన్స్ లీగ్‌ను 2026 నిర్వహించాలని ఐసీసీ నిర్ణయం తీసుకుంది. అయితే, వేదిక ఎక్కడనేది ఇంకా నిర్ణయంచలేదని క్రికెట్ వర్గాలు తెలిపాయి.




# తప్పంతా నాదే..

**శ్రీశాంత్‌తో వివాదంపై హర్భజన్**



శ్రీశాంత్‌తో వివాదం తన కెరీర్ మొత్తంలో శాశ్వతంగా తుడిచిపెట్టేయాల్సిన ఘటనగా టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. ఈ వివాదంలో తప్పంతా తనదేనని విచారం వ్యక్తం చేశాడు. ఐపీఎల్ -2008 ఎడిషన్‌లో జరిగిన ఈ ఉదంతంపై హర్భజన్ తాజాగా రవిచంద్రన్ అశ్విన్ ఛానల్ 'కుట్టి స్టోరీస్' పాడ్‌కాస్ట్‌లో మాట్లాడాడు. నాటి ఐపీఎల్ మ్యాచ్‌లో శ్రీశాంత్‌పై హర్భజన్ చేయి చేసుకోవడం కలకలం రేపిన విషయం తెలిసిందే. తన టాక్ షోలో అశ్విన్ మాట్లాడుతూ హర్భజన్ తన కెరీర్‌లోంచి తుడిచిపెట్టేయాల్సిన ఘటన ఏమైనా ఉందా అని ప్రశ్నించాడు. దీనికి హర్భజన్ మనసులో ఉన్నది ఉన్నట్టుగా చెప్పుకొచ్చాడు. నేను తుడిచి పెట్టేయాలనుకునే ఒకే ఒక ఘటన శ్రీశాంత్‌తో వివాదమే. అసలు ఆ సమయంలో జరిగింది పూర్తిగా తప్పే. నేను అలా చేసుండాల్సింది కాదు. ఈ విషయంలో ఇప్పటికే 200 సార్లకు పైగా క్షమాపణలు చెప్పి ఉంటా.

ఇది జరిగి ఇన్నేళ్లు గడిచిపోయినా ఇప్పటికీ బాధ కలుగుతుంది. సందర్భం దొరికిన ప్రతిసారీ ప్రతి వేదికపైనా నేను క్షమాపణలు చెబుతూనే ఉన్నా. మనందరం పొరపాట్లు చేస్తాము. మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రయత్నిస్తాము. అతడు నా జట్టు సభ్యుడు. ఇద్దరం కలిసి ఆడుతున్నాం. ఆ గేమ్‌లో మేము ప్రత్యర్థులమన్న మాట వాస్తవమే. కానీ వివాదం అంతలా ముదిరి ఉండాల్సింది కాదు. ఈ విషయంలో తప్పు నాదే. అతడు చేసిన తప్పు ఏదైనా ఉంది అంటే అది నన్ను రెచ్చగొట్టడమే. అతడు చేసిన దాంట్లో పెద్దగా తప్పు పట్టాల్సింది ఏమీ లేదు. కానీ నేను చేసింది మాత్రం చాలా పెద్ద తప్పు అంటూ హర్భజన్ భావోద్వేగానికి గురయ్యాడు.

ఆ వివాదంపై శ్రీశాంత్ కూతురు అన్న మాటలు నన్ను ఇప్పటికీ బాధిస్తున్నాయి. ఓ సందర్భంలో ఆమెతో నేను ఆప్యాయంగా మాట్లాడుతున్నప్పుడు నాతో మాట్లాడటం తనకు ఇష్టం లేదని ఆమె చెప్పింది. నువ్వు మా నాన్నపై చేయి చేసుకున్నావు అని అన్నది. ఆ మాటలు నా గుండెను ముక్కలు చేశాయి. కన్నీళ్లు ఉబికివచ్చినట్టైంది. నా ప్రవర్తన ఆ చిన్నారిపై ఎంతటి ప్రభావం కలిగించిందో అన్న బాధ కలిగింది. నా గురించి తను ఏమనుకుంటోందో అని తెగ కలత చెందాను. తన తండ్రిపై చేయి చేసుకున్న వ్యక్తిగా నేను మిగిలిపోయాను. ఇది నా మనసుకు పెద్ద దెబ్బ. శ్రీశాంత్ కూతురికి ఇప్పటికీ క్షమాపణలు చెబుతాను. కానీ ఈ విషయంలో ప్రస్తుతం నేను ఇంతకు మించి చేయగలిగిందేమీ లేదు. నాపై నీ అభిప్రాయం మారేందుకు ఏం చేయాలని ఇప్పటికీ అడుగుతుంటా. నేను అలాంటి వాణ్ణి కాదని చెబుతుంటా. పెద్దయ్యాక ఆమెకు నాపై ఉన్న అభిప్రాయం మారుతుందని ఆశిస్తున్నా. చిన్నారికి ఎప్పటికీ మద్దతుగా ఉంటా.. అంటూ హర్భజన్ సింగ్ తన మనసులో ఆవేదనను వెలిబుచ్చాడు.

### 23 ఏళ్ల తరువాత..

# భారత్‌లో చెస్ ప్రపంచకప్

చాలా సంవత్సరాల తర్వాత చెస్ ప్రపంచకప్‌నకు భారత్ ఆతిథ్యం ఇవ్వబోతోంది. దాదాపు 23 ఏళ్ల తర్వాత ఈ ప్రతిష్టాత్మక టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది అక్టోబర్ 30 నుంచి నవంబర్ 27 వరకు చెస్ ప్రపంచకప్ భారత్‌లో జరగబోతోంది. ఈ విషయాన్ని అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే-ఎఫ్ఐడీఈ) సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఏ నగరంలో జరిగేదీ తరువాత వెల్లడిస్తామని తెలిపింది. ఈ టోర్నీ పూర్తిగా నాకౌట్ ఫార్మాట్‌లో జరగబోతోంది. ఈ మెగా టోర్నీలో మొత్తం 206 మంది చదరంగ క్రీడాకారులు పాల్గొంటారు. మొత్తం 8 రౌండ్లు జరుగుతాయి. క్రీడాకారులు ప్రతి రౌండ్‌లో రెండు ఆటలు ఆడతారు. ఓడిపోయిన అభ్యర్థులను ఎలిమినేట్ చేస్తారు. ఒక్కో రౌండ్ మూడు రోజుల పాటు జరగుతుంది. మ్యాచ్‌లోని తొలి 40 ఎత్తులకు 90 నిమిషాలు కేటాయిస్తారు. ఆ తర్వాత మిగిలిన ఆటకు 30 నిమిషాలు మాత్రమే ఇస్తారు. అలాగే ఆటగాళ్లు ఎత్తులు వేసేందుకు తీసుకునే సమయాన్ని బట్టి ప్రతి ఎత్తుకు 30 సెకెన్ల ఇంక్రిమెంట్ కూడా పొందుతారు.




భారత్‌లో చివరి సారి 2002లో హైదరాబాద్‌లో చెస్ ప్రపంచ కప్ జరిగింది. ఆ తర్వాత చెస్‌కు సంబంధించి కొన్ని మెగా టోర్నీలు జరిగాయి కానీ, ప్రపంచకప్ మాత్రం ఇప్పటివరకు జరగలేదు. 2022లో చెస్ ఒలంపియాడ్, 2024లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్, 2025 ఏప్రిల్‌లో ఉమెన్స్ గ్రాండ్ ప్రిక్స్ టోర్నీలు జరిగాయి. అక్టోబర్‌లో చెస్ వరల్డ్ కప్ జరగబోతోంది.

# మరో ఐదు వికెట్లు తీస్తే..




నాలుగో టెస్ట్‌లో బుమ్రా ఆడితే కొన్ని రికార్డులు సాధించే అవకాశం ఉంది. ఇంగ్లాండ్, భారత్ మధ్య ఈ నెల 23 నుంచి నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. మాంచెస్టర్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ భారత్‌కు చాలా కీలకం. ఇందులో గెలిస్తేనే టీమ్‌ఇండియా సిరీస్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. దీంతో మాంచెస్టర్ టెస్టులో జస్ప్రీత్ బుమ్రా ఆడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఒకవేళ అతను ఈ మ్యాచ్ లో ఆడితే పలు రికార్డులను బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. బుమ్రా మరో ఐదు వికెట్లు పడగొడితే ఇంగ్లాండ్ గడ్డపై టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన ఆసియా బౌలర్‌గా నిలుస్తాడు. ప్రస్తుతం ఈ ఘనత పాక్ మాజీ బౌలర్ వసీమ్ అక్రమ్ (53 వికెట్లు, 14 మ్యాచ్‌లు) పేరిట ఉంది. బుమ్రా ఇప్పటివరకు ఇంగ్లాండ్‌లో 11 టెస్టులు ఆడి 49 వికెట్లు తీశాడు. మరో ఐదు వికెట్లు తీస్తే అక్రమ్‌ను దాటేస్తాడు.

అంతేకాకుండా ఈ మ్యాచ్‌లో బుమ్రా ఐదు వికెట్ల ఘనత సాధిస్తే మరో రికార్డు కూడా అందుకోనున్నాడు. వసీమ్ అక్రమ్‌ను వెనక్కినెట్టి సేనా (ఎస్ఈఎన్ఏ- సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజీలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో అత్యధికసార్లు ఐదు వికెట్ల ఘనత సాధించిన ఆసియా బౌలర్‌గా నిలుస్తాడు. ప్రస్తుతం ఈ ఇద్దరూ సేనా దేశాల్లో 11 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశారు. అంతే కాకుండా ఒకవేళ బుమ్రా మాంచెస్టర్ టెస్టులో మూడు వికెట్లు పడగొడితే ఇషాంత్ శర్మ (51)ని అధిగమించి ఇంగ్లిష్ గడ్డపై ఎక్కువ వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు సృష్టిస్తాడు. బుమ్రా కనీసం రెండు వికెట్లు సాధిస్తే ఇంగ్లాండ్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 100 వికెట్లు పూర్తి చేసుకుంటాడు. ఇప్పటివరకు భారత్ తరపున రవిచంద్రన్ అశ్విన్ (150), రవీంద్ర జడేజా (122), అనిల్ కుంబ్లే (117), కపిల్ దేవ్ (113) ఈ ఫీట్ అందుకున్నారు.

# అఫ్గాన్ మహిళా క్రికెట్‌కు ఐసీసీ బాసట



అఫ్గానిస్తాన్ మహిళా క్రికెట్ జట్టుకు అండగా ఉంటాయని ఐసీసీ ప్రకటించింది. అఫ్గానిస్తాన్‌లోని తాలిబన్ల ప్రభుత్వం విధించే ఆంక్షలు ఆ దేశ మహిళా క్రికెట్ జట్టు పైనా తీవ్ర ప్రభావం చూపాయి. ఇతర క్రీడలతోపాటు క్రికెట్లోనూ మహిళలు ఆడటంపై 2021లోనే తాలిబన్ ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన వార్షిక సమావేశంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే రెండు మెగా టోర్నీల్లో అఫ్గాన్ మహిళా జట్టు ఆడేందుకు అవసరమైన సహాయసహకారాలు అందిస్తామని ఐసీసీ వెల్లడించింది. అఫ్గాన్ ప్లేయర్లకు ఐసీసీ ఈవెంట్లలో సముచిత అవకాశాలు కల్పిస్తాం. ఐసీసీ వుమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ తోపాటు వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది. అత్యుత్తమ ప్రదర్శన చేసేందుకు దేశవాళీలోనూ వారికి అవకాశాలు కల్పిస్తాం" అని ఐసీసీ తెలిపింది. అఫ్గాన్ మహిళా క్రికెట్ జట్టుకు మద్దతిస్తామని చెప్పిన ఐసీసీ.. ఎలా అనేది వివరణ ఇవ్వలేదు.. ఇప్పుడు ఆ జట్టులో ఉన్న మహిళా క్రికెటర్లు ఎక్కువగా ఆస్ట్రేలియాలోనే ఉంటున్నారు. అంతర్జాతీయ కోచ్లు నిర్వహించే వర్క్ షాప్‌లకు వారిని ఆహ్వానించడం, అంతర్జాతీయ క్రికెటర్లతో ఆడేలా షెడ్యూల్ రూపొందించడం వంటి అంశాల్లో సాయం అందించే అవకాశం ఉంది. టెక్నికల్‌గానే కాకుండా నైతిక మద్దతు ఇవ్వాలనేది ఐసీసీ ఉద్దేశం. దీనికోసం ఐసీసీ డిప్యూటీ చైర్మన్ ఇమ్రాన్ ఖవాజా ఇప్పటికే బీసీసీఐ, ఈసీబీ, క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డులతో చర్చలు జరిపారు. హరారేలో జరిగిన గత సమావేశంలోనే అఫ్గాన్ మహిళా క్రికెట్ జట్టుకు మద్దతు ఇచ్చేందుకు ఆ బోర్డులు అంగీకరించాయి. 'దేశవాళీ'లో అవకాశాలు కల్పించే అంశం పైనా చర్చ జరిగినట్లు సమాచారం. ఆస్ట్రేలియా లోకల్ క్రికెట్ జట్లతో మ్యాచ్‌లు ఆడటం ఇందులో ఒక భాగమయ్యే అవకాశం ఉంది.

చైతన్య రథం
సినిమా
మంగళవారం 22 జూలై 2025 15

## పెద్ది.. మేకోవర్ ఇలా

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది'. చరణ్ తన పాత్రకు తగినట్టుగా లుక్‌ను మార్చుకున్నాడు. వర్కవుట్స్ చేస్తున్న ఫొటోని షేర్ చేస్తూ.. "పెద్ది కోసం ఇలా మారుతున్నా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం" అనే క్యాప్షన్ పెట్టాడు. చరణ్ న్యూలుక్‌ను ఫ్యాన్స్ వైరల్ చేస్తున్నారు. ఇప్పటికే 'పెద్ది' గ్లింప్స్ పాన్ ఇండియా స్థాయిలో ప్రత్యేకమైన ఉత్సుకత రేకెత్తించింది. అందుకు దీటుగానే బుచ్చిబాబు సినిమా రూపొందిస్తున్నారు. తాజాగా చెర్రీ లుక్ ఆ అంచనాలను మరింత పెంచాయి. చెర్రీ 16వ ప్రాజెక్టుగా వస్తున్న పెద్దిలో జాన్వీకపూర్ కథానాయిక. వాస్తవ సంఘటనల ఆధారంగా ఫిక్షనల్ కథతో సినిమా తెరకెక్కిస్తున్నట్టు బుచ్చిబాబు ఓ సందర్భంలో చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానుంది.



## విచారణకు పిలిచిన ఈడీ

### బెట్టింగ్ యాప్‌ల కేసులో సినీ ప్రముఖులకు నోటీసులు




బెట్టింగ్ యాప్‌ల దర్యాప్తును ఈడీ ముమ్మరం చేసింది. అభియోగాలు ఎదుర్కొంటున్న సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. జులై 23న విచారణకు రావాలని రానాకు నోటీసులో పేర్కొంది. 30న ప్రకాశ్‌రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మిలు విచారణకు హాజరుకావాలని ఈడీ సూచించింది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ కొనసాగిస్తోంది. మొత్తం 29మంది సినీనటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) నమోదు చేసిన సంగతి తెలిసిందే. నిందితులు జంగిల్ రమ్మీ, జీత్విన్, లోటస్ 365.. తదితర బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగులో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ. వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్టు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. ఈ క్రమంలోనే సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది.

## మా బడ్జెట్ పరిధి అంతే..



విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలు.. వెరసి నవాజుద్దీన్ సిద్ధిఖీ. ప్రతిభ ఉన్నా తనలాంటి నటులతో ఎక్కువ బడ్జెట్ సినిమాలు రూపొందించేందుకు మేకర్స్ సందేహిస్తుంటారని పేర్కొన్నాడు. గొప్ప నటుడైన ఇర్ఫాన్ ఖాన్ పరిస్థితి అలాగే ఉండేదని గుర్తు చేసుకున్నారు. తన కెరీర్లో ఎదురైన విమర్శలతోపాటు సినిమాల బడ్జెట్ గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "నువ్వు నటుడివా?, యాక్టర్‌గా కనిపించట్లేదే అని నా కెరీర్ ప్రారంభంలో కొందరు విమర్శించేవారు. తొలుత బాధపడినా..కెరీర్ విషయంలో మాత్రం ఎప్పుడూ భయపడలేదు. నేను రంగు తక్కువ అయినా ఈ స్థాయికి చేరుకోగలిగా. అయితే, నాలాంటి వారితో రూ.25కోట్ల బడ్జెట్‌కు మించి సినిమాలు నిర్మించేందుకు ఎవరూ ముందుకు రారు. ప్రేక్షకులు మా సినిమాలు చూడాలనుకుంటారు. కానీ పరిమిత స్క్రీన్లలోనే అవి ప్రదర్శితమవుతుంటాయి. ఎక్కువ స్క్రీన్స్‌లో మాలాంటి వారి చిత్రాలు ఆడితే.. మమ్మల్ని చూసేందుకు ఎంతమంది వస్తున్నారనేది అర్థమవుతుంది. పబ్లిక్ యాక్టర్, ఇండస్ట్రీ యాక్టర్ (బంధు ప్రీతిని ఉద్దేశించి) అని రెండు రకాల వారున్నారు. ఇండస్ట్రీ యాక్టర్ సినిమాలను చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపించకపోయినా భారీస్థాయిలో విడుదలవుతుంటాయి. కానీ, ఆడియన్స్ చూడాలనుకునే మాలాంటి పబ్లిక్ యాక్టర్ సినిమాలు 300స్క్రీన్లపై రిలీజ్ అవుతుంటాయి" అన్నారు సిద్ధిఖీ.

## సినిమా అంటే యుద్ధంలాంటిదే!

### హరిహర వీరమల్లు ప్రెస్‌మీట్‌లో పవన్ వ్యాఖ్య



పవన్‌కల్యాణ్, నిధి అగర్వాల్ లీడ్ రోల్స్‌లో క్రిష్, జ్యోతికృష్ణలు తెరకెక్కించిన చిత్రం –హరిహర వీరమల్లు. జులై 24న రానున్న పీరియాడిక్‌యాక్షన్ ఫిల్మ్‌ను ఏఎం రత్నం నిర్మించారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా శనివారం నిర్వహించిన స్పెషల్ ప్రెస్‌మీట్‌లో పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ –"సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. ప్రాజెక్టు కోసం కష్టపడ్డామని చెప్పడానికి ఇబ్బందిగా ఉంది. ఒక సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి ఏఎం రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను రాజకీయాలకు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికొచ్చింది"అన్నారు. "కోహినూర్ వజ్రం చుట్టూ తిరిగే ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు. క్రిష్ మంచి కాన్సెప్ట్‌తో ముందుకువచ్చారు. రత్నం ఈ సినిమా కోసం ఎంతో నలిగిపోయారు. ఈ సినిమా పూర్తవుతుందా, లేదా? అనుకున్నపుడు కీరవాణి ప్రాణంపోశారు. ఒక్కోసారి డబ్బులు, సక్సెస్ కోసం కాదు ఇండస్ట్రీ బాగుకోరే వ్యక్తుల వెంట నిలవడం ఎంతో ముఖ్యం. అందుకే ప్రత్యర్థులు తిడుతున్నా మీటింగుకు వచ్చా. నాకు సినిమా అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణవాయువుతో సమానం" అని పవన్ వ్యాఖ్యానించారు. "మిగతా హీరోలకు బిజినెస్ అయినంతగా నా సినిమాలకు అవ్వదు. నేను ప్రజల కోసం దృష్టిపెట్టాను. బాబీడియోల్ అద్భుతంగా చేశారు. ఈ సినిమా ప్రమోషన్‌ను నిధి తన భుజాలపై వేసుకుంది. ఈ సినిమా అనాథ కాదు.. నేనున్నా అని చెప్పడానికే వచ్చాను. కోట్లాది ప్రజలకు అండగా ఉండేవాడిని. దేశ సమస్యల కోసం పోరాటాలు చేసేవాడిని. నాసినిమాకు అండగా ఉండలేనా? అనిపించింది. నా సినిమాల సమయంలో గతంలో ఎన్నో ఇబ్బందులు పెట్టారని మీకూ తెలుసు. మన ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ఎంతో ఆదరిస్తోంది. అందుకే ఈ సినిమా ప్రచారంలో భాగం కావాలని వచ్చాను. భారతీయ సినిమాకు కుల మత భేదాలు ఉండవు. క్రియేటివిటీ మీదనే ఆధారపడి ఉంటుంది. చిరంజీవి కుమారుడైనా, తమ్ముడైనా ఎవరైనా టాలెంట్ లేకపోతే నిలబడలేరు. రేపు నా కుమారుడైనా అంతే. ఇక్కడ ప్రతిభే ముఖ్యం" అని పవన్ పేర్కొన్నారు.

"ఈ సినిమా కోసం తెల్లవారుజామున 2 గంటలకు లేచి కష్టపడేవాడిని. జ్యోతికృష్ణ ఎంతో సత్తా ఉన్న దర్శకుడు. ఈ సినిమా ఫలితం పూర్తిగా ప్రజల చేతిలో ఉంటుంది. మిగతా వారితో పోలిస్తే నేను కొన్ని పనులు చేయలేను. సుస్వాగతం సినిమాలో బస్సుమీద ఎక్కి డ్యాన్స్ చేయమన్నారు. నేను చేయలేక చచ్చిపోయా. సినిమాలు చేయలేను మానేస్తానని మా వదిన (చిరంజీవి సతీమణి సురేఖ)కు కూడా చాలాసార్లు చెప్పాను. యాక్షన్ సీక్వెన్స్ కూడా మార్షల్ ఆర్ట్స్ చేశా కాబట్టి అవగాహన ఉంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అని వేరు చేయడం నాకు నచ్చదు" అని పవన్ అన్నారు.

## కాంతార ప్రీక్వెల్ స్టామినా ఇదీ..!



కన్నడలో తెరకెక్కిన 'కాంతార' బాక్సాఫీస్‌ను షేక్‌చేసింది. ఈ సినిమాతో హీరో కమ్ డైరెక్టర్ రిషబ్‌శెట్టి పాన్ ఇండియా హీరో అయ్యారు. కాంతారను పూర్తి యాక్షన్ థ్రిల్లర్‌గా మేకర్స్ రూపొందించగా.. ఇందులోని వైవిధ్యమైన కంటెంట్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేసింది. జాతీయ అవార్డును సైతం గెలుచుకున్న సినిమా.. జనాల్లోకి బలంగా వెళ్లింది. తాజాగా.. రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో 'కాంతార చాప్టర్ 1' తెరకెక్కింది. గతంలో వచ్చిన 'కాంతార సినిమాకు ఇది ప్రీక్వెల్. రిషబ్ స్వీయ దర్శకత్వంలోనే రూపుదిద్దుకుంటోంది.చిత్రబృందం నేడు అభిమానులకు సర్‌ప్రైజ్ ఇస్తూ.. 'కాంతార జర్నీ' పేరిట గ్లింప్సును విడుదలచేసింది.ఇది కేవలం సినిమా కాదు.. దైవిక శక్తి అంటూ రిషబ్ తన జర్నీని వివరించారు. 250రోజులు దీన్ని చిత్రీకరించినట్టు తెలిపారు.మేకింగ్ వీడియోలో కాంతార చిత్రానికి సంబంధించిన విజువల్స్, భారీ మేకింగ్, క్యాస్టింగ్ చూపెట్టారు. మొత్తానికి మరోసారి ఇండియన్ బాక్సా ఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసేందు కు కాంతార ప్రీక్వెల్ సిద్ధమైనట్టే కని పిస్తోంది. ఈ చిత్రాన్ని హొంబలే ఫిలింస్ బ్యానర్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించింది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధం చేస్తున్నారు.

## ఇండస్ట్రీలో ఇది సహజం..

ప్రస్తుతం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలు 'వార్ 2', 'కూలీ'. రెండూ అగ్ర హీరోలవే కావడం, రెండూ ఒకేరోజు విడుదల కానుండడంతో అందరి దృష్టి వీటిపైనే ఉంది. ఇండస్ట్రీలో ఆరోజు వార్ తప్పదా? అని చర్చ సాగుతోంది. తాజాగా ఈ విషయంపై నటి శ్రుతి హాసన్ మాట్లాడారు. తన కెరీర్లో ఇలా చాలాసార్లు జరిగిందన్నారు. "ఇలాంటి వార్లు బాక్సాఫీస్ వద్ద సహజమే. నేను నటించిన సినిమాలు ఇతర స్టార్ హీరోల సినిమాలతోపాటు ఎన్నోసార్లు విడుదలయ్యాయి. కొన్ని చిత్రాలు అనుకున్న సమయానికే విడుదలవ్వాలి. గతంలో నేను నటించిన 'సలార్' బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ 'డంకీ'తోపాటు విడుదలైంది. దేని ప్రత్యేకత దానికి ఉంటుంది. ఈ విషయంలో నటీనటులు ఏం చేయలేరు. చిత్ర నిర్మాతలే ఒక సినిమాకు మరో దానికి మధ్య సమయం ఉండేలా చూసుకోవాలి. కూలీ, వార్ 2 రెండింటి కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ రెండింటినీ చూసేందుకు వారికి సమయమివ్వాలి కదా. లోకేశ్ సినిమాల్లో అన్నిరకాల భావోద్వేగాలుంటాయి. 'కూలీ'ని కూడా అదేస్థాయిలో తెరకెక్కించారు. కాకపోతే ఇది భిన్నమైన కథాంశంతో భారీగా రూపొందింది" అని అన్నారు.

రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'కూలీ'లో శ్రుతిహాసన్, నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రత్యేక పాటలో పూజా హెగ్డే ఆడి పాడింది. తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇక వార్ 2 కూడా భారీస్థాయిలో తెరకెక్కింది. టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్, బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌లు ఇందులో నటించారు. రెండు చిత్రాలూ ఆగస్ట్ 14న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానున్నాయి.

